"సిద్ధ మకరధ్వజ"
ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19,

ఆంధ్రపత్రిక

ఐరిస్
నిరాలు
వాడి ఒక
కలములకు
చాల
మంచివి.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 134 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 13-8-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

కొన్ని కొన్ని గ్రామాలను కలిపి వ్యవసాయోత్పత్తి కోట నిర్ణయం

భారత వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. పి. సింగ్ రాయ్ ఇటీవల ఆంధ్ర వాణిజ్య మండలి (మద్రాసు) లో ప్రసంగించారు.

అమలుచేయడానికి మరి కొంతకాలం పడ్తుందని కేంద్రమంత్రి డే ప్రకటన

అభివృద్ధి కేంద్రాల కార్యక్రమాలతో ఆహారోత్పత్తి పథకాలను కలపాలని రాష్ట్రాలకు ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 12: కొన్ని కొన్ని గ్రామాలు కలిసి ఇంతింత పంట పండించాలని నిర్దేశించటం జరుగుతోందని సమాజాభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డె ఇవ్వాళ లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ డే ఇంకా ఇట్లా అన్నారు: "అయితే ఎరువులు, విత్తనాలు, మరింత మంచి పరికరాలు లభించటానికి కొంత కాలం పడుతుంది. కనక ఇట్లా నిర్దేశించే లక్ష్యాలను ఆచరణలోకి తీసుకురావటానికికూడా ఇంకాకొంత కాలంపట్టవచ్చును."

వ్యవసాయోత్పత్తి అధికం చేయటంలో పంచాయతీలను ఎంతవరకు వినియోగించుకోవట మవుతోందన్న దానికి శ్రీ డే ఇట్లా సమాధానం ఇచ్చారు: కొన్ని పంచాయతీలు మైనర్ ఇరిగేషన్ పనుల నిర్వహణలోనూ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయటంలోనూ తోడ్పడ్డాయి. వ్యవసాయోత్పత్తి నిమిత్తం ఆయా గ్రామాలకు పథకాలు చేయటంలో కూడా పంచాయతీలు పాలుగొంటున్నాయి.

శ్రీ రఘువీర్ సహాయ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ డే ఇట్లా అన్నారు: వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలగురించి పంచాయతీలు ప్రచారం చేయవలసి వుంటుంది. అందుకు వాటికి అందుబాటులో వుండేటట్లు రైతులకు కొందరికి శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వ్యవసాయ కార్యక్రమాలను తయారు చేయటంలోనూ, అమలు చేయటంలోనూ అభివృద్ధిమండలపంచు పథ్యుల సహకారం పొందవలసిందిగా ఇటీవల రాష్ట్రప్రభుత్వాలను కోరటమైనదని శ్రీమతి హంసా మెహతా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

హామీలసంఘం సభాపతిచే ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 12: రాష్ట్ర శాసనసభ 7 వ సమావేశానికి ఈ కింది వారిని హామీలసంఘంగా ఏర్పాటు చేశారని ఇవాళ శాసనసభలో సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రకటించారు:

అధ్యక్షుడు: శ్రీ వాసుదేవ్ కృష్ణాజీ నాయక్. సభ్యులు—శ్రీయుతులు ఎమ్. ఆర్. అప్పారావు, ఎల్. లక్ష్మీదాసు, పి. బసిరెడ్డి, రావి నారాయణరెడ్డి, ఆర్. బి. రామకృష్ణరాజా. శ్రీమతి మనూరు చేనంగారలు.

ఈ కింది సభ్యులను దరఖాస్తుల సంఘానికి సభాపతి నియమించారు. అధ్యక్షుడు: ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్. సభ్యులు— శ్రీయుతులు బి. రంగారెడ్డి, సి. కోదండరామరెడ్డి, పి. వరసింగరావు, శ్రీమతి అమ్మన్నరాజా గారలు.

విజయవాడలో కుంభవృష్టి

విజయవాడ, ఆగస్టు 12: విజయవాడలోనూ, నగర పరిసరాల్లోనూ గత 24 గంటల్లో మంచివాన కురిసింది. ఇవ్వాళ ఉదయం 8 గంటల వరకు 4 అంగుళాల 10 సెంట్ల వాన పడింది.

నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై స్థానిక టెలిఫోనులు చెడిపోయాయి. విజయవాడ-భావీపేటల మధ్య వాన ఎక్కువగా వున్నందున మద్రాసునుంచి ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా వచ్చింది.

కాంబోడియా ప్రధానమంత్రి శ్రీ నొరొడమ్ సిహనూక్, భరూగైతో, ఆగస్టు 11 న ఢిల్లీకి వచ్చినప్పుడు విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ, శ్రీ కృష్ణమీనన్, శ్రీమతి లక్ష్మీమీనన్ స్వాగతం ఇచ్చారు.

కంబోడియాకు ఇరుగు పొరుగు రాజ్యాలవల్ల చిక్కులు

శ్రీ నెహ్రూతో సంప్రతింపుల నిమిత్తం ఢిల్లీకి రాజకుమార్ నొరొడమ్ రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కంబోడియా ప్రధాన మంత్రి రాజకుమార్ నొరొడమ్ సిహనూక్ ఈ సాయంకాలం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో గంటన్నర పైచిలుకు గడిపారు. తమ దేశాన్ని ఎదుర్కొంటున్న చిక్కులగురించీ, అంతర్జాతీయ పరిణామాల గురించీ వారు శ్రీ నెహ్రూతో చర్చించి వుంటారని నమ్మబడుతున్నది.

రాజకుమార్ నొరొడమ్ గౌరవార్థం శ్రీ నెహ్రూ రాత్రి విందుచేశారు. విందుసమయంలోనూ, ఆ దరిమిలానూ కూడా వారి సంప్రతింపులు కొనసాగాయి.

రాజకుమార్ నొరొడమ్ ఈ మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. పాలం విమానాశ్రయంలో వారికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, శ్రీ వి. కృష్ణమీనన్, శ్రీమతి లక్ష్మీమీనన్ విదేశవ్యవహారాలశాఖ కార్యదర్శులు, త్రివిధసేనాధిపతులు, ఇతర దేశాల రాయబారులు సాదరమైన స్వాగతం నిచ్చారు.

కంబోడియా విదేశాంగమంత్రి శ్రీ సోన్ సాన్, దైనాలో కంబోడియా రాయబారిగా నియుకుడైన శ్రీ లెంగ్ శత్ కూడా ప్రధానితో వచ్చారు. నిరంతా రేపు ప్రొద్దున్నే బయలుదేరి పెకింగ్ వెడుతున్నారు.

ఏమిటి ఇట్లా ఆకస్మికంగా ఢిల్లీ, పీకింగ్ ప్రయాణాలు పెట్టుకొన్నారు? అని పత్రికల ప్రతినిధులు ప్రశ్నిస్తే రాజకుమార్ నొరొడమ్ సూటిగా ప్రత్యుత్తరం ఇవ్వలేదు. ముందుగానే సిద్ధంచేసిన ఒక ప్రకటనను పత్రికల వారికి పంచిపెట్టించారు. అందులో తమ దేశానికి వెలుపలనుంచి తీవ్రమయిన చిక్కులు కలుగుతున్నాయనీ, ఇరుగు పొరుగు రాజ్యాలు (దక్షిణ వియత్నాం, లావోలాండ్) రాజ్యాలు తమ తటస్థ విధానాన్ని పరిగణించేటట్లు ఆదేశించేలేదనీ అందువల్ల తాము చేసే ప్రతిపనినీ అపార్థం చేసుకొంటున్నాయనీ, కొన్ని దేశాలు శత్రుత్వంకూడా చూపుతున్నాయనీ, ఆటువంటి పరిస్థితులలో శ్రీ నెహ్రూను సంప్రతించి వివేకవంతులైన వారి సలహాలు పొందకుండా తాము ముందుకు పోజాలమనీ రాజకుమార్ నొరొడమ్ తెలియజేశారు.

పీకింగ్ ప్రభుత్వాన్ని పరిగణించి కంబోడియా ఇటీవల ప్రకటించినప్పుడు చైనా ప్రభుత్వం తమకు ప్రత్యేక ఆహ్వానం పంపించనీ, దానిని పురస్కరించుకొనే తాము పీకింగ్ వస్తున్నామనీకూడా తెలిపారు. పీకింగ్‌లో తాము ఒక వారంరోజులు గడపాలనుకొంటున్నామన్నారు.

రాజకుమార్ నొరొడమ్ ఆ సమస్య రాజకీయాలనుంచి వైదొలగి, కొన్ని వారాలక్రిందటే తిరిగి ప్రధానమంత్రిత్వం స్వీకరించిన సంగతి తెలిసిందే. వారు మళ్ళీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రభుత్వం మొట్టమొదట చేసిన పనులలో చైనా ప్రభుత్వాన్ని పరిగణించటం ఒకటి.

"చైనాను చేర్చుకుంటే సమితి నశనమౌతుంది"

అమెరికా వైదేశిక శాఖ వాదం

వాషింగ్టన్, ఆగస్టు 11: ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రజా రిపబ్లిక్‌కు ప్రాతినిధ్యం ఇవ్వడం తగదని, చైనా ప్రజా రిపబ్లిక్‌ను చేర్చుకున్నట్లయితే అంతర్జాతీయ శాంతి రక్షణలో ఐక్యరాజ్యసమితి పనికిమాలినదిగా తయారై నాశనమైపోతుందని, అమెరికా విదేశాంగశాఖ విదేశాలలోని తమ రాయబారులకు నివేదిక పంపుతూ అందులో స్పష్టంచేసింది.

"పెకింగ్ ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించినట్లయితే, ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు విధిగా ప్రవేశం ఇవ్వాల్సి వస్తాంది. ఇలా కమ్యూనిస్టు చైనాను సమితిలో చేరనీసే సమితి, నాశనం గాకపోయిన అంతర్జాతీయ శాంతి రక్షణ కృషిలో పనికిమాలినదవుతుందని అమెరికా అభిప్రాయం" అని ఈ నివేదికలో వివరించింది.

అమెరికాలో స్నేహంగా ఉన్న ఒక ప్రభుత్వాను, విశేషాలలో అమెరికా రాయబారులు అనేకమంది కొరడం చేత, సమితిలో కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్యం విషయమై అమెరికా విధానాన్ని మరొక మారు స్పష్టీకరిస్తు ఈ ప్రకటన చేయవలసి వచ్చిందని, విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశాన్ని ద్వృష్టిలో పెట్టుకొని, ఈ నివేదికను పెల్లడించడం లేదనీ, దానికీ దీనికీ యే సంబంధమూ లేదనీ ఆయన అన్నారు.

లండన్‌కు మాక్మిలన్ పునరాగమనం

లండన్, ఆగస్టు 12: బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

సమితి సమావేశంతర్వాత అధినేతల సభ

కృష్చేవ్ ఆలోచన: మాక్మిలన్‌కు జవాబు

మాస్కో, ఆగస్టు 11: అధినేతల సమావేశానికి ఉన్న అభ్యంతరాలన్నీ ఈ వారం పశ్చిమాసియా సమస్యపై సమితి సమావేశం మూలంగా తొలగిపోగలవని ఆశిస్తున్నానని సమితిసమావేశం అయినతర్వాత అధినేతల సమావేశం ఏర్పాటుచేయాలని తన మనస్సులో ఉందని, సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృష్చేవ్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌కు తెలియపర్చారు.

ఆగస్టు 7 న మాక్మిలన్ వ్రాసిన లేఖకు, శ్రీ కృష్చేవ్ నిన్న పంపిన సమాధానమిది. దీన్ని ఇవాళ ప్రచురించారు.

ఆగస్టు 8 వ తేదీ బ్రిటిష్ హోదర్ లేఖకు కూడా శ్రీ కృష్చేవ్ ఇదే సమాధానం పంపారు.

పశ్చిమాసియాలో ఇటీవలి సంఘటనలను బట్టి అధినేతల సమావేశం వెంటనే జరగడం అవసరమని శ్రీ కృష్చేవ్ మరొకమారు స్పష్టంచేశారు.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశం జరపాలన్న ప్రతిపాదనను "మేము అంగీకరిస్తున్నాం. కాని అధినేతలతో భద్రతామండలి ప్రత్యేక సమావేశం జరపాలని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన మార్పును శ్రీ కృష్చేవ్ పట్టించుకోకుండా తదలివేయడం విచారకరం" అంటూ ఆగస్టు 7 వ తేదీన బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ వ్రాశారు.

భద్రతామండలి స్వరూప స్వభావాలలో ఇప్పటున్న లోపాలను ఉన్నవి ఉన్నట్లే ఉంచి, పాశ్చాత్య సమావేశం మాత్రమే జరిపి నిర్దిష్టమైన చర్చలలోకి రష్యాను దిగలాగి అవసరం కాలయాపన చేయాలని పశ్చిమరాజ్యాలు ప్రయత్నించాయని అంగ చేతనే, బ్రిటిష్ ప్రతిపాదనను మొదట్లో ఒప్పుకొన్నా, తరువాత మనస్సు మార్చుకొని ఐక్యరాజ్యసమితి అసాధారణ సమావేశం తమ ప్రతిపాదించామని శ్రీ మాక్మిలన్‌కు పంపిన సమాధానంలో శ్రీ కృష్చేవ్ వివరించారు.

ఆ సమాధానంలో ఇలా ఉంది: "ఇరు రాజ్యాల అధినేతలతో సమావేశం జరగాలని మేము పట్టుపట్టాం. సోవియట్ ప్రభుత్వం సూచించిందే మా దొడ్డ మేమీ లేకపోయినా, ఈ సమావేశం జరగడమన్నది అవసరమై పోయింది. అధినేతలతో భద్రతామండలిసమావేశం జరుగుతున్నప్పుడు శ్రీ మాక్మిలన్ చేసిన ప్రతిపాదనవల్ల పోరాటాలే ప్రయోజనం నిష్ఫలమైన ప్రశ్నలు అవలంబించేటందు, అయినా భద్రతామండలి సాధారణ సమావేశం మాత్రమే ఏర్పాటు చేయాలని మండలి స్వరూప స్వభావాలలో ఇప్పటున్న లోపాలను ఉన్నవి ఉన్నట్లే ఉంచి దర్శలు కొనసాగించాలని పాశ్చాత్య రాజ్యాలు సంకల్పించుకొన్నాయి. మాకు ఆ తర్వాత తెలిసింది. సమీప, పశ్చిమ సీరియాలలో ప్రస్తుత ప్రమాద స్థితి యేర్పడడానికి, కేవలం బ్రిటిష్, అమెరికాల చొరవ ప్రమేయమే కారణమనీ, తమ దురాక్రమణ చర్యలను సమర్థించుకొనడానికి, 'ఫిలాడెల్ఫియా రాజ్యాంగ' అంటూ ఈ దొమ్మంతా ఇంకొకరిపై రుద్దడానికి మండలి సమావేశానికి హాజరు కావాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధించింది. బ్రిటిష్ మద్దతుతో నిరర్థకమైన చర్చలలోకి రష్యాను దిగలాగాలని అమెరికా పంకల్పించింది. ఈ విధంగా మండలి సమావేశం జరిగి నట్లయితే, పనికి మాలిన చర్చలతో కృతార్థకాల యాపన తప్ప మరేమీ ఉండేది గాదు."

ఇటువంటి పరిస్థితుల్లో త్వరగా చర్చలు తీసుకోవడానికి, దురాక్రమణ ఆరికట్టడానికి, భద్రతా మండలి సమావేశం గాకపోతే, ఐక్యరాజ్య సమితి అసాధారణ సమావేశం జరపడం అవసరమని మేము అభిప్రాయపడ్డాము."

"బుధవారం నాడు ప్రారంభం కాబోయే సమితి అసాధారణ సమావేశం పరిస్థితిని సవ్యంగా ఎదుర్కొనలదని, ప్రాక్పశ్చిమ రాజ్యాధి వేతల సమావేశానికి చాలా మటుకు వీలు కల్పించగలదని ఆశిస్తున్నాను, సమీప, పశ్చిమ ఆసియాలలో ఇటీవల సంఘటనలను బట్టే, ఇటువంటి సమావేశం వెంట నే జరగడం అవసరమని మరింతగా స్పష్టమౌతోంది"

నిరుద్యోగం నివారణకు తగినవేర్పాట్లుచెయ్యలేదు

రాష్ట్ర ఎగువసభలో విమర్శలు

హైదరాబాదు, ఆగస్టు 12: నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగినన్ని ఏర్పాట్లు చెయ్యలేదనీ, అధిక ధరలను తగ్గించడానికి తగినన్ని కట్టుదిట్టాలు చెయ్యలేదనీ, గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞత తీర్మానంపై చర్చ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ఎగువసభ నిన్నటి సమావేశంలో పలువురు సభ్యులు విమర్శించారు. సమావేశానికి శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

అభివృద్ధికి దోహదమిచ్చే భూమి సంస్కరణలను అమలు జరపవలసిందుకూ పంచాయతీ సమితులను ఏర్పాటు చేసిపందుకూ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ వెంకటసుబ్బయ్య అభినందించారు. గవర్నరుకు కృతజ్ఞతతెప్పే తీర్మానాన్ని శ్రీనివాస్ వెంకటసుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశంలో ప్రతిపాదించారు. ఆయన ఇట్లా అన్నారు: "రాయలసీమకు కరువు ప్రమాదాన్ని తప్పించాలంటే ఆ ప్రాంతంలోని చెరువులన్నింటినీ వెంటనే బాగు చేయించాలి. రాయలసీమలో వర్షాభావం సంగతిని గవర్నరు తన ప్రసంగంలో ప్రస్తావించకపోవడం సమంజసంగాలేదు. తుంగభద్ర ఎగువ కాలువ, సిద్ధేశ్వరం ప్రాజెక్టునిర్మాణం త్వరగా జరిగేటట్లు ఏర్పాట్లుచెయ్యాలి. భూమి బ్యాంకు ఏర్పాటుచేసి, మూసివాయ్యున్నతి దృష్టితో వాస్తవ కౌలుదారులకు ఉద్యోగుల సమస్యను పరిశీలించాలి."

తీర్మానాన్ని శ్రీ ఆబూ యూసఫ్ బలపరిచారు.

రాజప్రముఖ్ అంటే తమకు పరిపడదు పదు, ఆయన, పథలో ప్రసంగించేప్పుడల్లా పథ నుండి బయటకు వెళ్ళాలనే గవర్నరు ప్రసంగాన్ని విసే అవకాశం కలగడం అపూర్వావకాశమని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుమ్ మొహీ ఉద్దీన్ అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "రాష్ట్రంలోని ఆర్థిక స్థితులను తన ప్రసంగంలో గవర్నరు ప్రస్తావించలేదు. తెలంగాణాలో ప్రభుత్వం అమలు జరపాలని అనుకొంటున్న భూమి సంస్కరణలు అభివృద్ధికరమైనవి కావు. రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువయిందని ప్రభుత్వం అంటోంది. మరి అధిక ధరలను అగుపులో పెట్టలేదు. రాష్ట్రంలోని కార్మికులకు చాలా తక్కువ వేతనాలు లభిస్తున్నవి. వారి స్థితిగతులను బాగు చెయ్యాలి. నిరుద్యోగ నివారణ ఏర్పాట్లేమీ జరగలేదు. ప్రజా వ్యయం పేరున నియంతృత్వధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతి హైదరాబాదునగరం కొంత చక్కపడినట్టి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రమే ఏర్పడిఉంటే నగరం పాడైపోయి ఉండేది. హైదరాబాదు అందమైన నగరం. కాని, నిరుద్యోగులు ఎక్కువైన నగరంగా తయారయినది. 1951 లో మొత్తం 50 వేలమంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు."

మంత్రి శ్రీ వి. బి. రాజు:— వెనకటి మంత్రి వారపత్వం...

శ్రీ మక్దుమ్ మొహీ ఉద్దీన్:— అయితే కావచ్చు. ఉద్యోగ భేరీ యేర్పాట్లు చెయ్యాలి

సమ్మె జరగకుండా చూడాలి

80 వేలమంది కార్మికులూ సంకల్పించిన సమ్మె జరగకుండా తగు ఏర్పాట్లు జరిపించవలసినదిగా శ్రీ వి. ఎస్. రావు విజ్ఞప్తి చేశారు. రాయలసీమలో వర్షాభావం సంగతిని గవర్నరు ప్రస్తావించకపోవడం దురదృష్టమన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "కనీస వేతనాలను ఇప్పించలేని ప్రభుత్వం ఎందులో అర్థంకాదు. సంఘాలలో ఎథ్యులుగా ఉండే కార్మికుల సమస్యలను పరిష్కరించే అనుభవం ఇప్పటి కార్మిక మంత్రికి లేనందున ఈ సమస్యను ఆయన పరిశీలించడం లేదు. ఆలాగైతే ముఖ్యమంత్రికి వదులు

(5 వ పేజీ చూడుడు)

తెనాలి మండల కాంగ్రెసు కార్యాలయంపై పోలీసుల దాడి

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 12: ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెనాలి డిసెంబరులో తెనాలిలోని మూడవమండల కాంగ్రెసు కార్యాలయంపై పోలీసులు దాడిచేసిన సంగతి పరిశీలనకు రాగా మండల కాంగ్రెసు కార్యాలయంపై పోలీసులు దాడి చేశారనే ఆరోపణను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఖండించారు.

తెనాలి మూడవ మండల కాంగ్రెస్ కార్యాలయం పై 1957 డిసెంబరు 18 న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు ఒకరు దాడిచేసిన మాటనిజమా అని శ్రీ వి. శివయ్య ప్రశ్నించారు.

దానిమీదట ముఖ్యమంత్రి ఇట్లా సమాధానం చెప్పారు. ముత్తినేని పాలెంకు చెందిన కొందరు కాపీలు కిందటి డిసెంబరు 18 న అయిదు ఎక్కి సంఘటనకో విది చేశారని సందులపేట కాపీలతో సంఘర్షణ పడినట్టారనీ తెనాలిలోని మొదటి పోలీసుస్టేషను సబ్ ఇన్‌స్పెక్టరుకు సరిమానంవచ్చింది రెండవ సంబరు పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టరు మరొకరు కొంతమంది పోలీసులతో వెంటపెట్టుకొని మొదటి సంబరు పోలీసుస్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడికి వెళ్ళారు. కాని అక్కడ ఎవరూ కనిపించలేదు. అక్కడినుంచి కాపీలందరు మూడవమండల కాంగ్రెసు కార్యాలయం వైపు వెళ్ళారని తెలిసి సందువ పోలీసులు అక్కడికి వెళ్ళి ఆ కార్యాలయం సమీపంలో ఉన్న 17 మందిని అరెస్టుచేశారు. వారి బస్తీనుంచి మూడులు నీలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారట. వ్యవహారాన్ని పూర్తిగా విచారించకుండా కాంగ్రెసు కార్యాలయం పై పోలీసులు జరిపిన దాడి ఇదిఅని అనటం సబబు కాదు అయితే అరెస్టయిన వారందరూ కాంగ్రెసు వాదులేనన్నమాట నిజమే.

"ఆంధ్ర విశ్వవిద్యాలయం"

[illegible] తాపు ప్రారంభోత్సవం చేశారు. స్వామి జ్ఞానానంద ప్రసంగిస్తున్నారు. మంత్రి పక్కన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టరు వి. యస్. కృష్ణ.

ఇద్దరిపై సెన్సెస్ విచారణ

లాహోరు, ఆగస్టు 11: డాక్టరు ఖాన్ సాహెబ్ హత్యసందర్భమున ఇద్దరి వ్యక్తులపై సెన్సెస్ విచారణ జరుగుతుంది.

శీతాబ్దము పైగా ప్రజాదరణలో నున్న బాత్‌గేట్ పరిమళ సువాసన కాస్టర్ హెయిర్ ఆయిల్

BATHGATE & CO., LTD.
CALCUTTA-1.

నూనె మిల్లు ఇజారా

ఆంధ్ర ప్రదేశ్‌లో నూనె గింజలు బలంగా పెరిగే ప్రాంతములో స్థాపింపబడి దక్కగా పనిచేయుచున్న ఆయిల్ మిల్లున్నూ రిఫైనరీయు యేకసాలు యీజారా మీద లభించును. ఇందు విషయమై వాస్తవముగా ఆసక్తిగల వారు వివరములకై బాక్సు నెం. 1700 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 వారికి దరఖాస్తు చేయగోరడమైనది.

గుంటూరు ఫస్టు ఆడిషనల్ కోర్టులో
S C 222/58

వాది: లేబ్రోలు వెంకటసుబ్బయ్య.
ప్రతివాది: తుత్తి బాస్కరరింగు-బెజవాడ. అను వారికి తెలియజేయునది ఏమనగా వాది పేరటికి ప్రతివాది 1-12-56 తేదిన వ్రాయించి యిచ్చిన ప్రాంశిరి నోటు అసలుపాయిదాలు రు. 346-7-6 బుకు దావా వేసినారు సదరు దావా ది 20-8-58 తేదికి వేసినారు వాయిదా రోజు పగలు 10 గంటలకు స్వయముగా గాని లేక వకీలుగారి ద్వారాగాని హాజరుఅయి తెలియపర్చుకొనవచ్చును.

ఆర్. ఎల్. నారాయణ, వాదిఅడ్వకేటు.

టెండరు నొటీసు

కర్నూల్ జిల్లా, కోవెలకుంట్ల తాలూకా, కోవెలకుంట్ల పంచాయతీయీ దిగువన నుదహరించిన రోడ్డు పని చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 25-8-1958 వ తేది సాయంత్రము 4 గంటలవరకు ప్రశిడెంటుగారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ తేదిన సాయంత్రము 4-30 గంటలకు పంచాయతీ ఆఫీసునందు తెరువబడును. ఇతర వివరములు యీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

గ్రాంటువర్కు-పంచాయతీ సంత మార్కెట్టునుండి గుంజలపాడునకు పొవు రస్తా మెటలీ రోడు చేయుట.
ఎస్టిమేటు మొత్తము రు. 9500/-
ధరావత్తు మొత్తము రు. 475/-

కె. అంకిరెడ్డి,
ప్రశిడెంటు.
కోవెలకుంట్ల పంచాయతీ,
కోవెలకుంట (కర్నూల్ జిల్లా)

బండ్లమూడి హనుమాయమ్మ హిందూ బాలికల హైస్కూలు, గుంటూరు.

తెలుగు తెలిసిన ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయినిలు స్త్రీలు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలయును. దరఖాస్తు పత్రములను గుంటూరు మూడవ పర్కిలు గరల్సు స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు గారికి పంపవలయును. దరఖాస్తులు యీ క్రింది చిరునామాకు 20-8-1958 తేదీలోగా పంపవలయును.

పోలూరి వెంకటేశ్వరరావు,
కరస్పాండెంటు,
గుంటూరు: 8-8-1958.

పబ్లిక్‌వర్క్సుశాఖ, ఆంధ్రప్రదేశ్

చిట్ టెండరు నొటీసు

పనిపేరు:- కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, కొత్త జాంపూడి గ్రామములో కొత్త చెరువును నిర్మించుట.

పై నుదహరించిన పనికి సీలు వేసిన టెండరులు లంప్‌సమ్ కాంట్రాక్టు ఫారములో విజయవాడ పర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 19-9-58 తేది సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి దరఖాస్తు చేసి తెలుసుకొనవలెను.

1. టెండరు ఫారము ఖరీదు రూ. 2.04 పయిసెలు
2. ప్రభుత్వ ధరావత్తు రూ. 7500
3. అదనపు ధరావత్తు రూ. 7500
4. టెండరు డాక్యుమెంట్లను దరఖాస్తులకును తేది 10-9-58 వరకు లభించు.

(సం.) సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ.

మద్రాసు, స్మాల్‌కాసెస్ కోర్టు.
దావా నెం. 8217/58

వాది :- ముత్యాల బాలయ్య చెట్టి,
ప్రతివాదులు :- వి. విరభద్రాచారి, 2. వి. వీరన్నాచారి, 3. వి. మల్లికార్జునాచారి, పత్రికం, గుంతికల్లు, వి. అలంపురప్పనుమరులు.

రు. 1150లున్నూ ఖర్చులున్నూ రాబట్టుకోవడానికి వాది ఇచ్చిన ఆఖరుతీర్పునందు నిమిత్తం 111 వ జడ్జి యెదుట 26-8-58 వాయిదా పడినది.

కె. వెంకట్రామయ్య, వాది అడ్వకేటు.

ఆరోగ్య కేంద్రాలు విరివిగా నెలకొల్పాలి

ప్రభుత్వానికి గ్రామవైద్య మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 6: ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ గ్రామవైద్య మహాసభ ఇచటన శ్రీ వంకి నేని మధుసూదనరావు అధ్యక్షతన జరిగింది. వైద్యులపై మోపు త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని ఆయుర్వేద పంచ అధ్యక్షులు కోరుతూ తీర్మానించారు. ఆరోగ్య కేంద్రాలు విరివిగా ఏర్పాటుచేసి గ్రామవైద్యులను నియమించి ప్రజలకు వైద్యసహాయం లభింపజేయాలని కోరారు. ప్రస్తుతం ఇక్కడవున్న గ్రామవైద్య శిక్షణ కేంద్రమును ప్రభుత్వం అభివృద్ధిచేసి మిగతా వారిని గ్రామవైద్య కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు పోలీసు ఆత్మహత్య

శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాదు, ఆగస్టు 11: నెల్లూరు పట్టణంలో ఒక పోలీసు కానిస్టేబులు ఆత్మహత్య చేసికొన్నమాట నిజమేనని హోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

పేదరికం, అనారోగ్యం ఈ ఆత్మహత్యకు కారణాలన్నారు.

పేదరికంవల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నవికనుక, పోలీసుల జీతాలు పెంచే ఆలోచన ఏమైన వున్నదా అని ఒకరు అడుగగా, ఈ పోలీసు పేదరికానికి కారణం పెద్ద కుటుంబం వుండటమూ, అనారోగ్యమూ అని మంత్రి అన్నారు.

వేలేరులో ఉద్యానవనం

ఆరుగోలను, ఆగస్టు 8: వేలేరు గ్రామంలో నిర్మించిన శ్రీ ఆవిరి వేణి వెంకట్రామయ్య స్మారక ఉద్యానవనానికి ఈ వేళ కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖామంత్రి శ్రీ ఎస్. కె. జే. ప్రారంభోత్సవం జరిపారు.

మంత్రివెంట జిల్లాకలెక్టరు శ్రీ బి. జి. గంగోపాధ్యాయ; ప్రణాళికాశాఖ అధికారి శ్రీ సి నరసింహం; శాసనసభ్యుడు శ్రీ యం. ఆర్. అప్పారావు, జిల్లా పశువైద్యశాఖాధికారి శ్రీ ఎం. కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగులు వేలేరు వచ్చారు.

నూజివీడు డిప్యూటీకలెక్టరు, అభివృద్ధికేంద్రం అధికారి నాయకులకు స్వాగతం చెప్పారు. సభకు సుమారు 2000 మంది ప్రజలువచ్చారు. గ్రామపంచాయతీ తరపున, నూజివీడు అభివృద్ధికేంద్రం తరపున, గ్రామముస్లింల తరపున సన్మానపత్రాలు సమర్పించారు.

మంత్రి తమప్రసంగంలో ప్రణాళిక నిర్వహణకు ప్రజలు విరివిగా తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు. సమష్టిగా ఎంతటి కార్యాలనైనా సాధించవచ్చునని, ప్రజలు ప్రతిపనిలోను ఉత్సాహంతో పాల్గొనాలనీ సలహాచెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలలో పురుషులే కాక, స్త్రీలు కూడా పాలుగొంటున్నందుకు అభినందనలు పొగడిరి. స్త్రీలను అన్ని పనులలోను భాగమిచ్చి, ప్రోత్సహించే ప్రణాళిక ముందంజ వేయగలదని తెల్పారు. శ్రీ బి. యస్. మూర్తి వందనసమర్పణం చేశారు.

వీరవల్లిలో సభ

తరువాత శ్రీ యస్. కె. జే. ఈ గ్రామానికి వచ్చారు. గ్రామస్థులు, మంత్రిని, ఆయనవెంట వచ్చినవారిని బ్యాండువాయిదాలతో ఊరేగించారు. తెరుపరి ప్రత్యేకముగ నిర్మించిన వేదిక వద్దకు మంత్రిని తీసుకువెళ్లారు. వీరవల్లి అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ యల్. పి. కుటుంబరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సుమారు 3000 మంది ప్రజలు హాజరయ్యారు. వేదికపై జిల్లా కలెక్టరు శ్రీ బి. జి. గంగోపాధ్యాయ, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. యస్. మూర్తి, శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, సి. నరసింహం, జె. యస్. రాజేంద్రరావు కూర్చున్నారు. పంచాయితీ అధ్యక్షుడు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ యస్. కె. జే. తమసమాధానంలో ప్రభుత్వం ద్రవ్యసహాయము చేసినంతమాత్రాన ప్రణాళిక విజయవంతం కాదనీ, ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలలోపాల్గొని ప్రణాళికను విజయవంతం చెయ్యాలనీ కోరారు. ఉద్యోగస్తులు ప్రజలను సమీకరించి, ప్రతిపనిలోను వారిని ప్రోత్సహించి, వారితో సహకరించాలని హితవుచెప్పారు. పశుసంరక్షణకూ ఏర్పాటుచేసిన పశుప్రదర్శనను మంత్రి మూచి కొని యాడారు. శ్రీ వై. వెంకటసుబ్బయ్య బహూకరించిన సుమారు రూ 2000 విలువచేసే భూమిలో సమాజమందిరాన్ని నిర్మించేందుకు శ్రీ లంకా గోపాలకృష్ణారావు సుమారు రూ 5000 విరాళం ఇచ్చారు. దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెల్పారు.

తరువాత శ్రీ యస్. కె. జే మహిళా సంక్షేమమండలి కార్యాలయాన్ని మంత్రిగారు తీసుకువెళ్లారు. వీరవల్లి అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ యల్. పి. కుటుంబరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సుమారు 3000 మంది ప్రజలు హాజరయ్యారు. వేదికపై జిల్లా కలెక్టరు శ్రీ బి. జి. గంగోపాధ్యాయ, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. యస్. మూర్తి, శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, సి. నరసింహం, జె. యస్. రాజేంద్రరావు కూర్చున్నారు. పంచాయితీ అధ్యక్షుడు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

(స్వ. వి.)

దేశపురోభివృద్ధికి కార్మికుల కృషి

మంత్రి సంజీవయ్య హితవు

గుంటూరు, ఆగస్టు 9: "జాతీయ సంపద అభివృద్ధి కావాలంటే, కార్మికులు దేశభక్తితో కృషిచేయటం చాలా అవసరం. కార్మికులకు ఇస్తున్న జీతాలు వారి జీవితావసరాలకు చాలుతున్నవా? అనేది ఒకప్రశ్న. వీరికి చాలినంత జీతాలు ఇవ్వటానికి యజమానులకు శక్తి ఉన్నదా? అనేది మరొకప్రశ్న. ఈ రెండు సమస్యలను సమన్వయం చేయటం ప్రభుత్వంవిధి." అని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 6 వ తేదిన ఇక్కడ జిల్లా మోటారు రవాణా కార్మికసంఘ ద్వితీయ వార్షికోత్సవ సభను ప్రారంభిస్తూ అన్నారు.

సభకు జిల్లాలోని అన్నిప్రాంతాల నుంచీ మోటారుకార్మికులు చాలా మంది వచ్చారు. ఉదయం జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పున్నయ చింపయ్య జెండాప్రతిష్ఠాపన చేశారు. తరువాత ప్రతినిధులసభ జరిగింది. సాయంకాలం శాసనసభ్యుడు శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షతన మహాసభ జరిగింది. సంఘ కార్యదర్శి శ్రీ హుస్సేన్ మహాసభ కార్యక్రమ వివరాలను తెలియచేశారు. ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ అధిరాపురపు శేషగిరిరావు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

సభాధ్యక్షుడు మాట్లాడుతూ, బస్సు రవాణాను జాతీయంచేసిన తరువాతి కొత్తసమస్యలు ఉత్పన్నమయ్యాయనీ, వాటిని ఇప్పటు పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉన్నదనీ అన్నారు. జాతీయం కాకపూర్వం డ్రైవరు కండక్టర్లు సంబంధించిన జీతాలకు, జాతీయం అయినతరువాత వారికిస్తున్న జీతాలకు తేడాలున్నాయనీ, ఇదివరకు సంపాదిస్తున్న జీతమయినా వారికి యివ్వటంకనీసధర్మమనీఅన్నారు.

శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "నేటిప్రపంచంలో ఒక్క మోటారు కార్మికులదేకాక, అన్నిరంగాలలో పనిచేసేవారి సమస్య అతిప్రధానమయిన విషయం. కార్మికులకు ఇస్తున్న జీతం, వారిజీవితావసరములకు చాలుతున్నదా అన్నదొకప్రశ్న. వీరికి చాలినంత జీతమిచ్చుటకు యజమానులకు శక్తిఉన్నదా అన్నది మరోప్రశ్న. వారిని నిర్బంధించినట్లయితే అసలు పరిశ్రమనే మూసివేసే ప్రమాదంకూడ సంభవించవచ్చు. అందువల్ల, ఈ రెండు సమస్యలను సమన్వయం చేయటం ప్రభుత్వవిధి. హెచ్చుజీతాలిచ్చేవారి హెచ్చులాభాలు పొందగలరు అనే విషయం సిద్ధాంతరీత్యా అందరు అంగీకరిస్తారు కాని, ఆచరణలో పెట్టటానికి ఎవ్వరూ సిద్ధంగాలేరు.

"సంఘంలో ఎప్పుడు రెండు అభిప్రాయాలు ముఖ్యంగా కనుపిస్తవి. ఆహారధాన్యాల ధరలు ఎక్కువచేయాలని రైతులుకోరుతారు. కాని కొనుక్కొనే ప్రజలు ధరలు తక్కువగా ఉండాలని ఆందోళనచెస్తారు. కాబట్టి సమన్వయదృష్టి ప్రభుత్వ బాధ్యత. జాతీయం చేయుకముందు కార్మికులు అనేకమంది యజమానులతో సంప్రదించవలసి వచ్చేది. అయితే జాతీయం అయిన తరువాత యజమాని ఒక్కరే కాబట్టి వారొక్కరితో సంప్రదింపులు జరుపులేకపోయాం. కార్మిక సమస్యల విషయంలో తెగాదాలు వచ్చినప్పుడు, రాజీకుదిర్చేందుకు కార్మికశాఖ అధికారి పదకు పంపితే సంప్రదింపులకు కార్మిక ప్రతినిధులే హాజరు కాకపోవుటం జరుగుతున్నది. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో ఇది అత్యంతి కోదనీయమైన పరిస్థితి.

"మోటారు కార్మికుల విషయంలో రెండుమూడు సంవత్సరముల క్రింద ఒక సంఘాన్ని నియమించటం, వారు కొన్ని సిఫారసులు చేయటం అందు మీదట ప్రభుత్వం కొన్ని ఉత్తరువులు చేయటం జరిగింది. అందరి కార్మికుల కొరకైల జాబితా తయారుచేసి పంపితే దానిని త్వరితగతిలో పరిశీలించవచ్చు. వ్యక్తిగతమైన సమస్యలే ఇప్పుడు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారు. కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పూర్తిగా గుర్తించింది. కాని ఆ యిబ్బందులను వీలైనంగా తొలగింపచేయాలి అనేదే నేటి సమస్య. తమపరిస్థితి ఎంతో నష్టమైనా, సంఘ శ్రేయస్సుకు కృషిచేసే కొద్దిమంది వ్యక్తులుంటే చాలు. స్వార్థరహితంగా పనిచేసే వారితో చర్చలు సమస్యల పరిష్కరించవచ్చు. అందువల్ల ఈ సమావేశంలో నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని విజ్ఞప్తి.

శ్రీ కొండాలి ఆంజనేయులు ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "జాతీయం చేయటంవల్ల ప్రజలు సంతృప్తి పడుతున్నారు కాని కార్మికులు మాత్రం అంత సంతృప్తి పడటం లేదన్నారు. జాతీయం అయినతరువాత ఇచ్చే జీతం తక్కువ, పనిచేయవలసిన గంటలు ఎక్కువ, భత్యాలు లేవు. ఇంతవరకు ఒకచోట ఉన్నవారు యిప్పుడు మరోచోట ఉండవలసి వస్తున్నది. జాతీయం చేసిన బస్సులు తక్కువ కావలసిన రూట్లు చాలాఉన్నవి. అందువల్ల జాతీయం కాని బస్సులలో ఉన్న పోకార్యాలన్ని కార్మికులకు కలుగచేయాలి. త్రిపాక్షిక సంఘ సిఫారస్సులను కొన్నిటినే ప్రభుత్వం ఆమోదించినది. అనుమతులు ఇచ్చేటప్పుడు మరతులు విధించవచ్చు."

శ్రీ ప్రగడకోటయ్య తమ ప్రసంగంలో పరిశ్రమలను ప్రభుత్వ పరం చేయటంవల్ల కార్మికులకు జరిగేలాభం ఉండదని, యజమాని మారటం మాత్రమేనని పరిశ్రమలో కార్మికుల భాగస్వాములయినప్పుడే వారికి లాభం ఉంటుందనీ అన్నారు. శ్రీ నాగప్ప మాట్లాడుతూ, పరిశ్రమలలో కార్మికులు భాగస్వాములు కావటంతో తమకు తృప్తి కలగదని, వారు పూర్తి యజమానులు కావాలనీ అన్నారు. చాలా కాలం క్రిందట సహకారపద్ధతి మీద కార్మికులే యజమానులుగా తాము బస్సులను నడిపించామనీ ఆ ప్రయత్నం జయప్రదంగా జరుగకపోవటం తమకు మంచి పాఠమ్మగుకలదనీ, ప్రతి కార్మికునకు తన జీతంలో కొంతి దాచినట్లయితే తరువాతి అది వాటాధనంగా సహాయపడగలదనీ తెల్పారు. శ్రీ శ్రీనివాసరావు కూడా ప్రసంగించారు.

శ్రీ హుస్సేన్ వందనసమర్పణం చేశారు.

(స్వ. వి.)

"క్షమసివారణ యేర్పాట్లు ప్రస్తావన లేదు"

గవర్నరు ప్రసంగంపై శాసనసభలో విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 11: ప్రభుత్వం అనుబంధాలకి తీసుకురాబోయే శాసనాల ప్రస్తావన కానీ, రాష్ట్రంలో వర్షాభావస్థితి యేర్పడిన ప్రాంతాలలో కరువు రాకుండా చేయదలచిన యేర్పాట్ల ప్రస్తావనగానీ గవర్నరు ప్రసంగంలో లేదని శాసనసభలోని అన్నిపక్షాల సభ్యులూ ఇవాళ్ళ విమర్శించారు. ఉభయసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నరు చేసిన ప్రసంగానికి కృతజ్ఞత చెప్పే తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇవాళ్ళ చర్చ ప్రారంభమైనది.

గవర్నరుప్రసంగానికి కృతజ్ఞతచెప్పే తీర్మానాన్ని రాష్ట్రశాసనసభలో ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రతిపాదించారు. భూమిసంస్కరణల బిల్లు, పంచాయతీ సమితుల యేర్పాటుబిల్లు, రోడ్డురవాణా నిర్వహణ సంస్థ యేర్పాటు, ఆబ్కారీ కంట్రాక్టరు బదులు గీతపారిశ్రామికుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడంవంటి వన్నీ భూస్వామిక ధోరణులను తొలగించి ప్రజాస్వామిక దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన అభివృద్ధికరమైన యేర్పాట్లే గానీ, పరిపాలనా సర్వహక్కులూ ఇంకా భూస్వామిక పరిపాలనాధోరణులు కనిపిస్తున్నవనీ వాటినికూడా తొలగించడం అవసరమనీ శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

షెడ్యూలు తెగలకులూ, షెడ్యూలు జాతుల విద్యావికాసానికి పాంథికాభ్యున్నతికి ఇతోధిక అవకాశాలను ఏర్పాటుచేయడం అవసరమన్నారు. కులవిద్యేపాల నిర్మూలనకు అంతిమ పరివివాహాల పద్ధతిని ప్రోత్సహించవలసినదిగా సూచించారు. కొలుదారహక్కులకు రక్షణ యేర్పాటుచేసి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించేటట్లు చేస్తే నేతప్ప అధికోత్పత్తి లక్ష్యం నెరవేరదన్నారు. భూమి యాజమాన్యం సందర్భంలో చేసే సంస్కరణల లక్ష్యం సహకార వ్యవసాయ విధానం కావాలన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "తెలంగాణా ప్రజల విద్యాభ్యున్నతికి ప్రత్యేకశ్రద్ధ వహించాలి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగాల సమన్వయం, శాసనాల సమన్వయం త్వరగా జరగాలి. ఉద్యోగులలో అసంతృప్తి నిర్మూలనకు అదనంగా యేర్పాటు చెయ్యాలి."

"తెలుగును రాష్ట్రప్రభుత్వభాషగా గుర్తించి ఉర్దూకు సముచితస్థానం ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

"ఆంధ్ర తెలంగాణా ప్రజలు ఉభయ ప్రాంతాలలో ప్రభుత్వ ఖర్చుతో అప్పుడప్పుడు పర్యటనలు చేసే యేర్పాటు రాష్ట్రంలోని ప్రజల భావాల సమైక్యతకు దోహదమిస్తుంది."

"రాష్ట్రంలో నిరుద్యోగులు తగ్గడానికివీలుగా, మూసివేసిన ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించ వలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

"మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సమకూర్చే వ్యవహారానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. ఏలూరు-నరసాపురం వంటి పెద్ద బస్సుమార్గాలను రోడ్డురవాణా నిర్వహణ సంస్థ స్వాధీనం చేసుకోవాలి. జాతీయం చేయడం విధానమని చెబుతూ, బాగా లాభాలు వచ్చే పెద్దమార్గాలలో బస్సులు నడిపే అనుమతులను వ్యాపారస్తులకు ప్రభుత్వం ఇవ్వడం శోచనీయం."

"రాష్ట్రంలో విద్యాపాటవం పెంపొందాలంటే అన్ని జిల్లాలలోని ఎయిడెడ్ పాఠశాలలనూ ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకోవాలి. ప్రతి పదిక విద్యావిధానం పట్ల ప్రభుత్వ వైఖరి సంతృప్తికరంగా లేదు."

"మద్యనిషేధ విధానంలో మాకు నమ్మకం ఉన్నది. కానీ ఇప్పుడు ఈ విధానాన్ని అమలు జరుపుతున్న పద్ధతి మాత్రం అనీతిపరులైన అధికారులు ఇంకా భాగస్వాములుగా కొనసాగినితే సహాయపడుతోంది. పైగా దీనివల్ల శాంతిభద్రతలకు హాని యేర్పడుతోంది. కనుక మద్యనిషేధ విధానాన్ని ఇంకా కట్టుదిట్టంగా అమలు జరపకపోతే జరపాలి, లేదా రద్దు చెయ్యాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు చక్కగా ఉన్నవి అనడం సమంజసంకాదు. ఇరవై అయిదు సంవత్సరాలు న్యాయ వాద వృత్తిలో అనుభవంతో శేరలు ఎక్కువవుతున్నవనీ, సర్వత్రా ఆసక్తి జీవితానికి ప్రమాదం కనిపిస్తోందనీ చేను చెబుతున్నాను.

పంచాయతీ సమితులకు ఇదివరకటి కంటే ఎక్కువ అధికారాలనుఒప్పజెప్పినందుకు ప్రభుత్వాన్ని శ్రీ పి. వెంకటసుబ్బయ్య అభినందించారు.

ఆశావహంగాలేదు

గవర్నరు ప్రసంగం ఆశావహంగా లేదని శ్రీ బద్దం యల్లారెడ్డి అన్నారు. ప్రజల ఆర్థిక సాంఘికాభ్యున్నతికి ప్రభుత్వం చేయబోయే యేర్పాటేమీ గవర్నరు ప్రసంగంలో సూచించ లేదనీ విమర్శించారు. రెవిన్యూమంత్రి అభిప్రాయప్రకారమే భూమి సంస్కరణలను అమలు జరిపితా పేదలకు పంపిణీ చేయడానికిఏమంతఎక్కువ భూమిలభించదు. కనుక ప్రభుత్వం రూపొందించిన భూమిసంస్కరణలబిల్లు కేవలం "భ్రమతుల్యమని" విమర్శించారు. హనుమంతరావు, సంఘం సిఫారస్సులపై ప్రభుత్వం చేసిన నిర్ణయాలు చాలా కొద్దిమంది ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తవని అన్నారు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల వేతనాల విచారణకు సంఘాన్ని నియమించనందుకు సంతోషం ప్రకటించి, తక్కువ వేతనాల ఉద్యోగుల వేతనాలను ఎక్కువ చెయ్యడానికి అదనంగా అయ్యే ఖర్చులో మూడింట రెండు వంతులు ఇస్తానని కేంద్ర ప్రభుత్వం రెండు పంచవర్షాల కిందట అన్నప్పుడు ఆ అవకాశాన్ని రాష్ట్రప్రభుత్వం వినియోగించుకోలేక పోయినదని విమర్శించారు. ఇప్పటి మాదిరిగా ఒకజిల్లా తరువాత మరొక జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేదాకా ఉపాధ్యాయులను వేచి ఉండమనడం న్యాయంకాదని, అన్ని జిల్లాలలోని ఎయిడెడ్ పాఠశాలలనూ వెంటనే ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకుని ఉపాధ్యాయులకు తగు సహాయం చేయడం అవసరమనీ సూచించారు. ప్రతి పక్ష పక్షాలపట ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి, వారిపట్ల కారంకలుపుకు రావడానికి తోడ్పడినన్నారు.

భూసంస్కరణలపై విమర్శ

గవర్నరు తన ప్రసంగంలో ప్రస్తావించిన భూమిసంస్కరణలు, తెలంగాణాలో అమలులో ఉన్న హైదరాబాదు కౌలుదారీ, వ్యవసాయ భూములకు పట్టాలు కలుగచేసే అభివృద్ధికరమైనవని కొనని శ్రీ పి. నరసింగరావు విమర్శించారు. పాఠశాలలను తెరిచిన రెండు నెలలకుముందా పాఠ్యక్రమాలను ప్రభుత్వం సవ్యయిచేయలేక పోయినందుకు కూడా విచారిస్తూ విమర్శించారు. అలవ్యయంగా పుస్తకాలను సవరణ చేసినందున, విద్యార్థులు నష్టపోతున్నారని పాఠ్యాంశాలను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అంటే ఇదివరకే తిరిగిపోయిన విద్యాపాటవాన్ని ఇంకా తగ్గిస్తున్నారని విమర్శించారు. ఈ అవకతవకలన్నింటికీ విద్యాశాఖాంత్రి శ్రీ పట్టాభి రామారావు కారణమని ఆరోపించి, ఆయన రాజీనామా ఇవ్వాలని శ్రీ నరసింగరావు అన్నారు.

అదనపు ఖర్చు

పరిపాలనానిర్వహణ ఖర్చుఇప్పటికే తలకుమించిన భారంగా ఉన్నదనీ, పంచాయతీ సమితుల ఏర్పాటువల్ల ఈ ఖర్చు ఇంకా ఎక్కువ అవుతుందనీ శ్రీ పి. ఎస్. అప్పారావు విమర్శించారు. ఇతరజిల్లాలకుకాయితే శ్రీకాకుళంజిల్లా అభివృద్ధి చెందాలంటే పంచకోణ ప్రాజెక్టులూ ఇతర ప్రాజెక్టులనూ జిల్లాలో జంటనే నిర్మించడం అవసరమన్నారు.

వర్షాభావం కారణంగా రాయలసీమలో పరిస్థితులు ఇంకా అధ్వాన్నం కాకుండా నివారించేందుకు విరివిగా యేర్పాట్లు చేయవలసినదిగా అధికారులను ప్రభుత్వం ఆదేశించలేదని శ్రీ ఎన్. సి. శేషాద్రి విమర్శించారు. ఆ ప్రాంతాలకు ప్రత్యేకశిస్తు మినహాయింపు భాగ్యం ఇవ్వడం అవసరమన్నారు.

వాణిజ్యపంటలపై ప్రత్యేక పన్నును రద్దుచేయవలసినదిగా శ్రీ రాజగోపాలనాయుడు కోరారు. "బస్సుమార్గాల" మంజూరు వ్యవహారంలో ఏకపక్షపాత జరుగుతోందని ప్రజలలో అనుమానం ఉన్నదనీ, దానిని ప్రభుత్వం తొలగించాలనీ అన్నారు.

భూస్వాముల బిల్లు

ప్రభుత్వం యాపాందించిన భూమి సంస్కరణబిల్లును భూస్వాముల బిలు అని అంటే బాగుంటుందని శ్రీ బి. కేశవరెడ్డి అన్నారు. భూమిపతి గరిష్ఠప్రమాణంమాత్రమే నిర్ణయించడం అనేది భూమియాజమాన్యాన్ని సంస్కరించాలనడమన్నారు. వ్యవసాయశాఖనుముఖ్యమంత్రే నిర్వహించాలని భారతీప్రధానిచేసిన సూచనపంగతిని ప్రస్తావించి చిన్న నీటివనర్లూ, గ్రామీణవిద్యుచ్ఛక్తి సప్లయిశాఖలనుకూడా ముఖ్యమంత్రే తీసుకుంటే, వ్యవసాయశాఖను ముఖ్యమంత్రి తన ఆజమాయిషీలోకి తీసుకొన్నా వ్యవసాయోత్పత్తులు ఎక్కువ కొనాలనన్నారు. తెలంగాణాలో గ్రామీణపరతి సౌకర్యాలను ఎక్కువ చేయవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం చేయుతున్న సర్వతోముఖాభ్యున్నతి అనేదంతా ఆయా శాఖలని వేదికలలో మాత్రమే కనిపిస్తుందని శ్రీ బసవయ్య విమర్శించారు. తెలంగాణాలో విద్యాసౌకర్యాలు అభివృద్ధి చెందాలన్న సంగతి ప్రభుత్వానికి తెలిసినా అందుకు కేటాయించే మొత్తాలను వినియోగించడం లేదంటూ అందుకు సిద్ధర్మంగా తెలంగాణాలో కిందటి సంవత్సరం తెలంగాణాలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించిన డబ్బును అసలు ఖర్చుపెట్టనే పెట్టలేదని చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు ఎక్కువయినవని గవర్నరు తన ప్రసంగంలో చెప్పిన సంగతి, ప్రభుత్వం సప్లయిచేసిన కరపత్రాలలోని వివరాలకు విరుద్ధంగా ఉన్నదని శ్రీ జెల్లంకి విశ్వేశ్వరరావు అన్నారు. బర్షాభావం, మొక్కల చీడల కారణంగా వ్యవసాయోత్పత్తులు నూటికి 8 వంతులు తగ్గినవని ఆ వివరాలలో ఉన్నదన్నారు. రక్షకశాఖ ఉద్యోగాలను క్రమబద్ధం చెయ్యడానికి హనుమంతరావుసంఘం చేసిన సిఫారస్సులను ప్రభుత్వం ఆమోదించలేదని విమర్శించారు. పారిశ్రామిక వివాదాల పరిష్కార న్యాయస్థానాల తీర్పులను అమలు జరపని పాలకవర్గాలపై ప్రభుత్వము చర్యయేమీ తీసుకోడం లేదన్నారు. అందుకు నిదర్శనంగా విజయవాడలోని "సుదర్శన్ అండ్ కంపెనీ" సంగతిని చెప్పారు.

అంతటితో సభను మర్నాటికి సభాపతి శ్రీ కాళేశ్వరరావు వాయిదా వేశారు.

అంతకుముందు, ప్రతిపాదనపై సభలో చర్చ ప్రారంభం కాబోతుండగా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ కింది ఆక్షేపణను తెలియజేశారు: "ఉభయ సభల సంయుక్తసమావేశంలో గవర్నరు ప్రసంగిస్తారని అన్నారు. సభా నిబంధనల ప్రకారం, ఉభయసభల సంయుక్త సమావేశాన్ని పిలిచే అధికారం రాష్ట్రపతికి ఉన్నది."

దానిమీదట "సమావేశం" అనే మాటను చాలాస్వేచ్ఛగా వాడుతున్నారని

సరిహద్దు సంఘటనలపై లోక్‌సభలో శ్రీ నెహ్రూ వివరణ

సమయం వచ్చినప్పుడు శ్రీ నూన్‌తో చర్చలకు సిద్ధమని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ఇటీవల సరిహద్దు సంఘటనలను గురించి, సమయం వచ్చినప్పుడు స్వయంగా పాకిస్తాన్ ప్రధాన మంత్రితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో వెల్లడించారు.

అస్సాం త్రిపురాప్రాంతంలో నాగాటికి ఎక్కువవుతున్న సంఘటనలకు ఆందోళన వ్యక్తపరుస్తూ ప్రతిపక్ష సభ్యులు ఆనేక విరామతీర్మానాలను ప్రతిపాదించినసందర్భంలో శ్రీ నెహ్రూ కల్పించుకొని, ఇటీవల తమకు పాకిస్తాన్ ప్రధానమంత్రికి పంపిన ఉత్తర ప్రత్యుత్తరాల సంగతి వివరించారు. ఈ సంఘటనలను గురించి ఎప్పటికప్పుడు అవసరమైతే రెండు మూడు రోజులకు ఒక పూరి తెలుపుతూ ఉంటానని ప్రధాన మంత్రి హామీ ఇచ్చారు.

"మనవైపునుంచి పాకిస్తాన్ సరిహద్దును అతిక్రమించడం జరుగుతుంనీ, ఇటీవల సరిహద్దున కాల్పులు పాకిస్తాన్ సేనలు తమ సరిహద్దు ఉల్లంఘనకు ప్రతీకారంగా జరిపిన వేనని పాక్ ప్రధాని వాదిస్తున్నారు. ఈ వాదనను నేను ఒప్పుకోలేదు. సరిహద్దు సంఘటనలను గురించి మీ కెవరో తప్పుడు సమాచారం తెలిపారని, నేను ఆయనకు సమాధానం వ్రాశాను." అని శ్రీ నెహ్రూ చెప్పారు.

సరిహద్దు సంఘటనల విషయం చర్చించడానికి, ఆగస్టు 28 న ఏర్పాటు చేయాలనుకొన్న, ఉభయ ప్రభుత్వాల కార్యదర్శుల సమావేశం బహుశా జరుగవచ్చునని అంటూ "ఏ స్థాయిలోనైనా సరే సమావేశం జరుపవచ్చని నేను తెలిపాను. అవసరమైతే ఈ విషయాలను చర్చించడానికి నా మంత్రులకు నేనూ సిద్ధంగా ఉన్నాను" అని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

సరిహద్దు సంఘటనల విషయమై శనివారం (ఆగస్టు 9 న) పాకిస్తాన్ ప్రధాన మంత్రివద్ద నుంచి ఉత్తరం వచ్చిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు. "బహుశ: ఇది ఆయన లండన్ నుంచి వ్రాసిన ఉత్తరం. ఇంకా ఆయన లండన్‌లో ఉన్నట్లే వార్తా పత్రికల ద్వారా తెలుస్తోంది. మొన్న ఈ ఉత్తరం అందింది. నిన్న నేను సమాధానం వ్రాసిపంపాను. మన ప్రభుత్వము, లేదా స్థానిక అధికారులు తమ ప్రాంతము పైదాడులు చేస్తున్నారని, కాల్పులు జరుపుతున్నారనీ, తమభూభాగాన్ని కొంత ఆక్రమించుకొన్నారని పాకిస్తాన్ ప్రధానమంత్రి ఆరోపించారు. ప్రతీకార చర్యగా త్రిపురా సరిహద్దును మూసివేశామన్న అర్థం స్ఫురించేలాగా ఈ రకంగా సరిహద్దుపై దాడి చేయడం మానివేస్తే, సరిహద్దును తిరిగి తెరుస్తామని ఆయన వ్రాశారు."

"సరిహద్దు సంఘటనలను గురించి పాకిస్తాన్ ప్రధాని వ్రాసిన విషయాలు పరిపూర్ణమని కావు. మీరీ ఉత్తరం లండన్‌లో కూర్చుని వ్రాశారు. సరిహద్దు సంఘటనలను గురించి మీకు ఎవరు తెలిపారో కాని సరిగా తెలపలేదు. అని నేను శ్రీ నూన్‌ను సమాధానం పంపాను. ఆయన ఇంకా లండన్‌లోనే ఉన్నారు గాబట్టి రెండుమూడు రోజులలో ప్రత్యుత్తరం వస్తుందనుకొంటున్నాను."

"ఇది ఎంతో ముఖ్యమైన విషయం. కాబట్టి ఈ సంఘటనలను గురించి ఎప్పటికప్పుడు సభవారికి తెలుపుతూ ఉంటాను. ఇప్పుడీ విరామ తీర్మానంవల్ల ప్రయోజనమేమీ ఉండదనే నా అభిప్రాయం" అని ప్రధానమంత్రి చెప్పారు.

"ఆవేశపడి కంగారుగా వ్యవహరించాలని మన అభిమతం గాదు. ఈ చిన్న సమస్యలను చిక్కుల పాలుచేసి పరిష్కారం గాకుండా, గొరంతి సంఘటనలు కొండంతెలుగా పెంచే చర్యలేవీ తీసుకోవాలని మన ఉద్దేశ్యం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

విరామ తీర్మానాలన్నింటిని, సభాపతి త్రోసివేశారు.

భారత ప్రాంతాలపై పాకిస్తానీ కాల్పులు

కరీంగంజ్ జిల్లాలో పైరుకోతకు ఆటంకం

కరీంగంజ్, ఆగస్టు 11: పాకిస్తానీ సైనికులు భంగాబజార్, సుర్మా ప్రాంతాలమీదికి ఇవ్వాళ్లే కూడా కాల్పులు జరిపారని అధికారవర్గాలు తెలిపారు. భారత సరిహద్దు పోలీసులు ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపారు.

పాకిస్తానీ సైనికులు సుర్మా ప్రాంతం మీదికి కాల్పులు జరపటం ప్రారంభించి 5 రోజులైంది. భంగాబజారు ప్రాంతంమీదికి కాల్పులు జరపటం మొన్న శనివారం ప్రారంభించారు.

కరీంగంజ్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ ముసీంద్రదాస్, శ్రీ బకేంద్రదాస్ నిన్న బంగాబజార్ ప్రాంతాన్ని విళ్ళి చూసివచ్చారు. పాకిస్తానీల కాల్పుల మూలంగా, పండించి కోతకు సిద్ధంగావున్న పైరును కోసుకొనటానికి కూడా ప్రజలు బయటికి పోలేకపోతున్నారనీ, ఈనగాచి నక్కలకు పెట్టినట్లవుతుందే అని సంకటపడుతున్నారనీ వారన్నారు.

144-వ సెక్షన్ అమలు

కరీంగంజ్ పట్నంలోనూ, ఖుషీరా నది వానుకొని మూడు మైళ్ళలోపున వున్న ప్రాంతాలలోనూ బాణసంచా కాల్చరాదని సబ్ డివిజనల్ ఆఫీసరు నిషేధించారు. ఈ ఉత్తర్వు ఇవ్వాళ్లే అమలులోకి వచ్చింది.

పాకిస్తానీల అక్రమవలస

న్యూఢిల్లీ, ఆగస్టు 11: గత సంవత్సరం జనవరి, అక్టోబరు నెలల మధ్య నెలకు సగటున 1600 మంది పాకిస్తానీలు అక్రమంగా భారతదేశంలోకి వచ్చారనీ, మే, జూన్ నెలలలో ఈ సంఖ్య 2,000 కు మించి పోయిందనీ వారిలో 250 మందిని తిరిగి వెళ్లిడానికి నిరాకరించారనీ అధికార ప్రకటన తెలుపుతోంది.

1956 అక్టోబరు నుంచి 1957 సెప్టెంబరు వరకూ అనుమతి పత్రాలతో భారతదేశానికి వచ్చి, తమకు యిచ్చిన మూడు నెలల గడువు తీరిపోయి నా వెళ్లకుండా వున్న పాకిస్తానీలు 45,500 మంది. 1957 లో 1000 మంది ముస్లింలు శాశ్వతంగా భారతదేశంలో వుండడానికి దరఖాస్తులు పెట్టగా 690 మందికి అనుమతి యివ్వబడుతుంది.

తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 9:— తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఇటీవల ముదునూరులో శ్రీ వెలగలదాని రెడ్డి అధ్యక్షతన జరిగినది.

ఈ తాలూకాలోని "జంక్షన్ కాలువ"కు పూడిక తీయించనందున సాగుకు చాలా ప్రతిబంధకాలు కలుగుతున్నాయనీ, అందువల్ల ప్రభుత్వం వెంటనే పబ్లిక్ వర్క్స్ శాఖకు ఉత్తరువులు జారీచేసి డ్రెడ్జరు తో పూడిక తీయించాలనీ, సమావేశం విజ్ఞప్తిచేసింది. ఈ విషయంలో తగు దృష్టిసారించి కృషి చేయవలసిదిగా తాలూకాలోని పార్లమెంటు సభ్యులను శాసనసభ్యులను, ఎనువసభి సభ్యులను, నీటిపారుదలమండలి సభ్యులను కోరింది.

గ్రామాలలో హరిజనులకు ఉచితముగా నివేశనస్థలములను మంజూరు చేయుటలో విపరీతమైన జాప్యం జరుగుచున్నందున, జిల్లా కలెక్టరు జోక్యం కలిగించుకుని వెంటనే స్థలాలు మంజూరు చేయించాలని మనవిచేసింది.

తాలూకాలోని అన్ని మండల కాంగ్రెసు సంఘములను, కార్యకర్తలను యీనెల 10 వ తేదీలోపల మండలమునకు 200 లకు తక్కువ కాకుండా ప్రాథమిక సభ్యత్వమును చేర్పించవలసినదిగా కోరబడినది. (స్వ. వి.)

మురపాక కేంద్ర అభివృద్ధి సంఘం

మురపాక, ఆగస్టు 9: ఈ అభివృద్ధి కేంద్రం క్రింద ఉన్న 97 గ్రామాలలో పనులు చురుకుగా సాగించేందుకు అభివృద్ధి సంఘం ఏర్పాటు అయింది.

ఈ సందర్భంలో జరిగిన సభను అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ కె. రామేశ్వరరావు ప్రారంభించారు.

వివిధ గ్రామములనుంచి వచ్చిన ప్రజలకు అభివృద్ధి కేంద్రం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ బలేపల్లి కూర్మనాయకులు గ్రామాలలో రైతుసంఘాలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరాన్ని తెల్పారు.

ప్రజలు తమ కష్టనష్టాలను అభివృద్ధి సంఘానికి ఎప్పటికప్పుడు తెలియపరచుకోవాలనీ ఆయా గ్రామాలలో జరుగవలసిన పనులు వేగముగా జరుగుటకు తాము తగిన ప్రయత్నములు చేయగలమని చెప్పారు.

అభివృద్ధి సంఘానికి దిగువపభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది: శ్రీయుతులు బి. కూర్మనాయకులు (అధ్యక్షుడు), పాశెట్టి సూర్యారావు (ఉపాధ్యక్షుడు), మాడుగుల సత్యనారాయణ (కార్యదర్శి), బులేపల్లి వెంకటరమణ (సహాయ కార్యదర్శి) పాలిశెట్టి విశ్వనాథం (కోశాధికారి)

గుంటూరు తాలూకా గ్రంథాలయ మహాసభలు

గుంటూరు, ఆగస్టు 8: తాలూకా గ్రంథాలయ మహాసభను యీ నెల ఆఖరువారంలో జరపాలని మహాసభతోపాటు వైజ్ఞానిక, పుస్తక ప్రదర్శనలు కూడా జరపాలనీ, శ్రీ సరస్వతీ గ్రంథాలయంలో శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త అధ్యక్షతన జరిగిన గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘ కార్యవర్గం తీర్మానించింది.

సమాజాభివృద్ధి పనులకు తోడ్పాటు

శ్రీ ఎస్. కె. డే హితవు

మంగళగిరి, ఆగస్టు 9: ప్రజలు తమలో తమకున్న విభేదాలను విస్మరించి, సమాజాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే, రేపు తేదీన ఇక్కడ ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ హితవు చెప్పారు.

మంత్రివెంట, రాష్ట్ర ప్రణాళికా శాఖ కమీషనర్ శ్రీ సి. నరసింహం డిప్యూటీ కమిషనరు శ్రీ రామలాల్, స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. సింహాద్రి, జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హలీం, జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎల్. మాలకొండయ్య, పార్లమెంటు. సభ్యుడు శ్రీ బి. ఎస్. మూర్తి, ఎనువసభి సభ్యుడు దామరి రమాకాంతరావు, శాసనసభ్యుడు పెనుకొండ రెడ్డి వచ్చారు. పంచాయతీ కార్యాలయంవద్ద రాగానే పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బిత్రాల లక్ష్మీనారాయణ, శ్రీ గోరిశాగన్న, మొదలైనవారు మంత్రికి పూలమాలలు వేసి, స్వాగతం చెప్పారు. ఉన్నతి పాఠశాల విద్యార్థులు సైనిక వందనం సమర్పించారు. పంచాయతీ తరఫున శ్రీ ఆలూరి రంగనాథం స్వాగతిపత్రం సమర్పించారు. శ్రీ డే దేశములో జరుగుచున్న సమాజాభివృద్ధికార్యక్రమాలను వివరించారు. ప్రపంచంలో కొన్ని దేశములకంటె మన దేశం వెనుకబడి ఉన్నదనీ, ప్రజలు ఐకమత్యంతో సామూహిక పద్ధతిలో వ్యవసాయాభివృద్ధి పనులుచేసి, హెచ్చుపంటలు పండించాలనీ విజ్ఞప్తిచేశారు.

తదు పరిమంత్రిపంచాయతీ సంఘం కార్మికులకోసం కట్టిస్తున్న వాడవీధి గ్రామప్రజలు శ్రమదానంలో నిర్మించిన రోడ్డును కంపోషు ఎరువుల ప్రదేశమును చూచారు. అభ్యుదయ నాట్యమండలి వైజ్ఞానప్రదర్శనములను నిర్వహించింది. ఆనంతరం శ్రీ డే పెదపట్లపూడి వెళ్లారు. ఆ సమీపంలో నిర్మించిన బాపూజీ నగరులోని ప్రమాతికేంద్రాన్ని బహిరంగ శాటకశాలను, పాఠశాలను సందర్శించారు.

చినకాకాని కాబిష్ట నీటిపారుదల పథకంక్రింద సాగుతున్న భూములనుచూచి చినకాకాని వెళ్లారు. అచ్చట ఆ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుద్రం వెంకటేశ్వరరావు మంత్రికి పూలమాలవేసి, స్వాగతం చెప్పారు. బాలభట సంఘం విద్యార్థినీలు సమర్పించిన సైనిక వందనమును స్వీకరించారు. పాఠశాలను, గ్రంథాలయాన్ని, పోలీసు వారు శ్రమదానములతో నిర్మించిన పనులను, మంగళగిరి సమాజాభివృద్ధికేంద్రం క్రింద జరిగిన పనులను చూచారు. శ్రీ బి. ఎస్. మూర్తి అధ్యక్షతన సభ పరిగింది. శ్రీ జి. వెంకటేశ్వరరావు వందనసమర్పణం చేశారు. (స్వ. వి.)

అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితులు

అనంతపురం, ఆగస్టు 9: జిల్లాలోని అనేక ప్రాంతాలలో క్షామపరిస్థితులు నానాటికి విషమించి పోతున్నాయనీ, కొన్ని ప్రాంతాలలోని ప్రజలస్థితి మరీ భయంకరంగా ఉన్నదనీ రాయలసీమ భారతి సేవక సమాజ సంయుక్త సమావేశ కర్త శ్రీ ఆర్. సుల్తాన్ తెల్పారు.

గత సంవత్సరం పంటలు చాలా తక్కువగా పండినందున ఈ సంవత్సరం రైతులవద్ద ఆసలే ధాన్యం లేదనీ పాటకజనానికి పనులు లేక బలవ పోతున్నారనీ వివరించారు. తోలకరి వానలకు వెసిన పైరు వర్షాలు లేక నిలువునా ఎండిపోయినవనీ, ఎక్కడైనా కొంత పైగువుంటే తెగులు తగిలి తుడుచుకుపోతోందనీ, బావులలోనీరు, దొడ్లలో గడ్డి కరువైపోయిందనీ, పరిస్థితులు ఇలాగే కొనసాగితే జిల్లాలో విపరీత పరిణామాలు కలుగుతాయని హెచ్చరించారు.

కూటికి నీటికి అల్లాడి పోతున్న ముసలివారికి, పిల్లలకు భారత సేవక సమాజం అక్కడక్కడ పాలకేంద్రాలను ప్రారంభించడానికి కృషిచేస్తున్నదని శ్రీ సుల్తాన్ తెల్పారు. ప్రభుత్వం అన్నీ ఫిర్కా కేంద్రాలలోనూ చౌకధరక్రియశాలలు ఏర్పాటుచేసి, ప్రజలకు తిండిగింజలు, పశువులకు మేత సరఫరా చెయ్యాలనీ కరువు పనులు ప్రారంభించాలనీ విజ్ఞప్తి చేశారు. కరువు పనుల నిర్వహణకు భారతి సేవక సమాజ కార్యకర్తలు తోడ్పడగలరని ఆయన మనవి చేశారు.

లారీ ప్రమాదం

ఒకరి మరణం: 8 మందికి గాయాలు

హైదరాబాదు, ఆగస్టు 11: మిఠాయి మార్కెట్ వద్ద ఇవ్వాళ్లే ఒక ట్రక్కు (లారీ) సైకిలుమీద వెడుతున్న వానిని గుద్దుకొని, నిలిచివున్న ఒక కారును కొట్టుకొని, కాలిబాటమీద కెక్కి పలాసరి ఒక సైకిలుదుకాణం మీద పడింది. ఈ సంఘటనలో 9 ఏళ్ళ బ్రవాడు ఒకడు చనిపోయి, 8 మంది గాయపడ్డారు.

ఈ సంఘటన జరిగినచోట జనం గుమికూడినందున కొంతసేపు రాకపోకలకు కూడా ఆటంకం ఏర్పడింది. పోలీసులు (ట్రక్కు డ్రైవరును అరెస్టుచేసి గాయపడినవారిని ఆస్పత్రికి పంపారు.

'ప్రధానమంత్రికి స్వేచ్ఛకమ్యూనిస్టులకు అనుకూల ప్రకటనలు చేసేవరకేనా?'

శ్రీ డాంగేకు శ్రీ పంత్ ప్రశ్న: తన ఆరోపణలను ఋజువు చేస్తానని డాక్టరు మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ప్రధాన మంత్రికి స్వేచ్ఛ కమ్యూనిస్టులకు అనుకూలమైన ప్రకటనలు చేసేవరకేనా అని నేను లోక్‌సభలో దేశీయాంగ మంత్రి శ్రీ పంత్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగేను ప్రశ్నించారు.

కేరళలోని పరిస్థితిపై తాను చెప్పిన ప్రతి విషయాన్నీ ఋజువుచేస్తానని ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ కె. బి. మీనన్ స్పష్టంచేశారు.

కేరళ పరిస్థితిపై శ్రీ నెహ్రూ చెసిన ప్రకటనను చర్చించాలని శ్రీ డాంగే ప్రతిపాదించిన విరామ తీర్మానాన్ని శ్రీ పంత్ వ్యతిరేకించారు. (ఈ సంఘటనలో తొలి వార్తలు నిన్నటి పత్రికలలోనే ప్రచురితమయ్యాయి సం॥)

(ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు డాక్టర్ మీనన్ (కేరళ) ఇలా అన్నారు "కేరళలో ప్రజల మనుగడకు భీతి లేదు. అక్కడ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొడ్డడం లేదు. న్యాయ నిర్వహణలో తరచు మంత్రుల జోక్యంవల్ల ప్రజలకు రాజ్యాంగంఇచ్చిన పౌరహక్కులు వినియోగం లేకుండా పోయాయి; పైగా అక్కడి ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు తగిన రక్షణ లేదు: పోలీసులు కొన్ని ప్రభుత్వ శాఖలు నిర్వహించవలసిన విధులకు అధికారపార్టీయే పూనుకొంది. ఇందువల్ల ప్రజల హక్కులకు భంగం వాటిల్లింది. రాజ్యాంగ నిబంధనలప్రకారం రాష్ట్రాలలో పరిపాలనపాడుతున్నది లేనిది రాజ్యాంగం 356 వ అధికరణ ప్రకారం కేంద్రప్రభుత్వం చూడవలసి ఉంది. నేను చెప్పిన ప్రతి విషయాన్నీ ఋజువు చేస్తాను."

'ఇతరరాష్ట్రాల్లోనూ హత్యలు జరుగుతున్నాయ్' —డాంగే

డా॥ మీనన్ ప్రతిపాదించిన విరామ తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ డాంగే ఇలా అన్నారు: "ఒక రాష్ట్రంలో శాంతి భద్రతల విషయమైతే పార్లమెంటులో చర్చించే వీలు లేదు. కాని కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వం ఉండడంవల్ల దీనికొక ప్రత్యేకత ఇస్తారేమో తెలియదు. ఇంగుకు నా అభ్యంతరం ఏమీ లేదు. కేరళనుగురించి ఇక్కడ సమగ్రంగా చర్చించడానికి సిద్ధంగా నే ఉన్నాను. కాని ఈ చర్చ ఒక విషయానికి శాంతి భద్రతలకు సం"బంధించి మాత్రమే జరగకూడదు ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఉన్నాయి కనుక ఆ రాష్ట్రాల శాంతిభద్రతలపై చర్చించడానికి వీలు లేదు. కాని కేరళలో కమ్యూనిస్టులు అధికారంలో ఉండడంవల్ల దీనిని చర్చించాలంటున్నారు. హత్య కావింపబడిన "ఐదుగురు దేశభక్తులలోను" కనీసం ఒక్క వ్యక్తియైనా నేరాలు చేయడానికి అలవాటు పడ్డవాడే. ఈయనకు రాజకీయాలతో సంబంధంలేదు. ఈ విషయాన్ని ప్రధానిగాని, దేశీయాంగ శాఖకాని దర్యాప్తు చేస్తుందా?

కాంగ్రెస్ సభ్యులు: అందువల్ల అతనిని హత్య చేయవచ్చా?

డాంగే: హత్యలనుగురించి కాదు నేను మాట్లాడేది, రాజకీయ హత్యలను గురించి, ఏరాష్ట్రంలోనైనా హత్యలు జరుగుతాయి. ఒక్క కేరళలోనూ మాత్రమే కాదు; ఇతరరాష్ట్రాల్లోనూ జరుగుతున్నాయి. హత్య గావింపబడినవారంతా తమవారేనని కాంగ్రెస్ గాని, ప్రజా సోషలిస్టు పార్టీగాని అంటే వాళ్లేమీ అభ్యంతరం లేదు. కాబట్టి స్వేచ్ఛ తీసివేసినవారికూడా ఈ పార్టీలు కలుపుకోవచ్చు. కేరళలో జరిగినవి రాజకీయ హత్యలు కాదు.

కేరళలో పౌర స్వాతంత్ర్యాలు లేవనీ, ప్రజలను హత్యలు చేశారనీ ఆరోపించారు. ఈ విషయాన్ని చర్చించాలి. హత్య కావింపబడినవారు ఎవరు అన్నది ఒక ప్రశ్న. హత్య కావింపబడ్డవారు ఏపార్టీకి చెందినవారో తెలిసికోవాలి.

సభనుండి ఒకరు: ఎంతమందికమ్యూనిస్టులను హత్య చేశారు?

డాంగే: అవసరమైతే ఈవిషయంపై దర్యాప్తు జరపాలి. సరియైన దర్యాప్తు లేకుండా ఆవేశాలతో చర్చించడం ఎందుకు? కేరళకు రక్షణ మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు వెడతారని తెలుస్తోంది. అన్ని పార్టీలూ కలిసి విచారణ జరపడం మంచిది. కమ్యూనిస్టులు. కమ్యూనిస్టేతరులు కలిసి సమగ్రవిచారణ జరపాలి.

డాక్టర్ మీనన్: నేను చెప్పిన ప్రతి విషయాన్ని రుజువు చేస్తాను. (ప్రజా సోషలిస్టు సభ్యులు వినుడు, వినుడు, అని కేకలు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానం)

కొట్టాటలలో ప్రభుత్వం జోక్యం చేసికోదట

డాంగే: "పౌర స్వాతంత్ర్యాన్ని గురించి గూర్చి మాట్లాడుతున్నారు. దీనికి సంబంధించినప్పుడు నాకు తెలిసిన సంఘటన ఒక్కటే. ఇద్దరు తాగి, వీధిలో కొట్లాడుకున్నారు. తాగడానికీ, కొట్లాడుకోవడానికీ వారికి పూర్తిస్వేచ్ఛ ఉంది. ఈ విషయంలో కేరళ ప్రభుత్వం జోక్యం చేసికోనేవీలు యేమీ లేదు. వీరిద్దరినీ నూనా ఒకడు మరొకడిని దంపాడు. దెబ్బపోయినవ్యక్తి తమ పార్టీవాడేనని ప్రజాసోషలిస్టుపార్టీ అంది. నేరాలుచేసినందుకు ఒకవ్యక్తిని శిక్షించడం రాజకీయసమస్యగా చూపెడుతున్నారు. తాగిఉన్నస్థితిలో వ్యక్తిని చంపితే, దానిని రాజకీయహత్య అంటున్నారు. హత్యలను ఈ విధంగా నిర్ణయించకూడదు."

కేరళలో పరిస్థితి ఎంతమాత్రం సమాదరకరంగాలేదని ప్రధాని ఒకసారి చెప్పారనీ, కాని తమపార్టీవారి ఒత్తిడివల్ల ఆయన మరోవిధంగా మాటాడారనీ శ్రీ డాంగే అన్నారు. ముందు ఆయన చేసిన ప్రకటన కమ్యూనిస్టు ప్రభుత్వానికి సహాయపడడం ఇష్టంలేక పోయిందన్నారు. "కేరళను గురించి పరిశీలించదలచుకుంటే, రాజ్యాంగాన్ని మార్చాలి, ఆవేశాలులేకుండా జోక్యం కలుగజేసుకోవాలనే భావం లేకుండా పరిశీలిద్దాం. కమ్యూనిస్టు ప్రభుత్వం కావడంవల్ల ప్రభుత్వాన్ని రద్దుచేయాలనేభావం కూడదు.

కేరళలో భూస్వాములను అరెస్టుచేస్తే...

"మరోవిషయం, కేరళలో పౌర స్వాతంత్ర్యానికి మరింత భంగం కలిగించే సంఘటన ఉంది. ఒక జిల్లాలో పెద్దపెద్ద భూస్వాములు ఉన్నారు. వీరు తమ భూములను సాగుచేయడానికి అంగీకరించడంలేదు. ఇందువల్ల రాష్ట్రంలో ఆహారోత్పత్తి దెబ్బతింటోంది. ఈ భూమిని సాగుచేయాలని వారికి మేం చెప్పాం. అందుకు వారు ఒప్పుకోలేదు. దీనికి కారణం కౌలుదారులకు ఇచ్చిన కొన్ని హక్కులను తీసివేయాలని వారు కోరడమే. ఈ భూస్వాములను అరెస్టుచేస్తే, పౌర స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లిందని అందోళన బయలుదేరుతుంది."

రాజ్యాంగవిరుద్ధంగా ప్రధాని మాట్లాడరాదని శ్రీ హిరేన్‌ముఖర్జీ (కమ్యూ) అన్నారు.

ప్రధానమంత్రి ప్రకటన కేరళ ప్రజలకు ప్రాణంపోసిందని డాక్టర్ మీనన్ అన్నారు.

పంత్ సమాధానం

శ్రీ డాంగే ప్రతిపాదించిన తీర్మానంపై దేశీయాంగమంత్రి శ్రీ పంత్ ఇలా చెప్పారు: "ప్రధానమంత్రికిగల స్వేచ్ఛనుగురించీ, దేశంలోని ముఖ్యవిషయాలపైఆయన అభిప్రాయాలు తెలియజేయడానికి సంబంధించి శ్రీ డాంగే తీర్మానాన్ని ప్రతిపాదించారు. ప్రధాన మంత్రికి కొన్ని ప్రత్యేక హక్కులు, సౌకర్యాలు ఉన్నాయి. కేరళనుగురించీ ఆ రాష్ట్ర పరిపాలనునుగురించీ ఈ మధ్య మాత్రమే ప్రధానమంత్రి మాట్లాడలేదు. ప్రధానమంత్రి ఆనేకమార్లు చేసిన ప్రకటనలకు కమ్యూనిస్టుపార్టీయే వత్తం తెలిపింది. తమను విమర్శించేవారికి ప్రధాని ప్రకటనలను అడ్డుపెటుకొంటూ వచ్చారు. ఆ ప్రకటనలకు వారు భిన్నార్థం చెప్పుకొంటూ వచ్చారు. కమ్యూనిస్టుపార్టికి అనుకూలంగా ఉన్న ప్రతివిషయాన్నీ, ప్రతి మాటనూ వేగంగా తీసికొన్నారు. కాని ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉండేమాట ఒక్కటే ప్రధాని మాట్లాడేవీలు లేదు. విచక్షణగా, పార్టీ అభిమానాలు ఎవరికి ఉన్నాయి? శ్రీ డాంగే తీర్మానంలోని సారాంశం ఇది. కమ్యూనిస్టుపార్టినిగురించి బాగా మాట్లాడితే అందుకు మీకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంది. మా అభిప్రాయాలకు భిన్నంగా ఉండే ఒక్క మాటయినా అన్నారా. మిమ్ములను దుయ్యబడతాం. ప్రధాన మంత్రివంటివానికి సౌభావ్యాతంత్ర్యం లేదు. పౌరస్వాతంత్ర్యవిషయానకు అవలంబించవలసిన మార్గం ఇదా?

ఇదివరలో ప్రధాని చేసిన ప్రకటనను కమ్యూనిస్టుపార్టీ ప్రశంసించింది. "ఆయన రాజకీయులకు అతీతంగా మాట్లాడారు. తమ పార్టీని కూడా విమర్శించారు. నిష్పక్షపాతమైన అభిప్రాయం తెలిపారు"—ఇది ఆనాటి విమర్శకుల దృష్టి. కాని తమకు ఇసంతేని మాటలు ప్రధానమంత్రి చెప్పితే- అందుకు వారు అంగీకరించరు; బహుశ, వారి దృష్టిలో ఆయన ఆ పదవికి అర్హుడు కాదు. ఇక ప్రభుత్వం చేసే అన్ని కాసనాలూ పాక్షికమైనవే. ఇది వారి వ్యవహారం."

తమ పార్టీ సభ్యులు చెప్పిన విషయాలకు సమాధానం చెప్పవలసిందని శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూ) పట్టుపట్టగా శ్రీ పంత్ ఇలా అన్నారు: "క్షేత్రగణితంలోని బిందువు మాదిరిగా వారు చెప్పేదానిలో విషయం ఏమీ కనిపించడంలేదు. అసలు వారు చెప్పేదానిలో విషయం ఉందేకదా కనిపించడానికి? ఒకవేళ విషయం అనేది ఉన్నా, విరామ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిన అవసరంలేదు."

శాంతిభద్రతల రక్షణ రాష్ట్రాలదే

"శాంతి భద్రతల రక్షణకు సంబంధించినంతవరకూ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలది. అలాంటి సాధారణ విషయాలను ఇక్కడ చర్చించడం నూ అభిమతం కాదు. అలాకాకపోతే, కైవంచిన వ్యవహారాలలో మేం జోక్యం చేసుకోవలసి వస్తుంది. కాని ఇప్పుడు మాకొక ప్రశ్న ఎదురైంది. సభలో కమ్యూనిస్టు పార్టీవాయకులు శ్రీ డాంగేయే స్వయంగా చర్చించాలనికోరుతున్నారు. తమ సూచనకు అంగీకరించకపోతే, పాక్షిక దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అంటున్నారు. కేరళలో ఏం జరిగినా ఇక్కడ విరామ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిన పని లేదు. ఆ పరిస్థితికి రాష్ట్రప్రభుత్వానిదే బాధ్యత. అక్కడ ఏం జరిగింది, ఏం జరగలేదు అనేదానిని గురించి నేనేమీ మాట్లాడ దలచుకోలేదు. ఎవరు ఏమి చెప్పినా, యదార్థవిషయాల ఆధారంగా నిష్పక్షపాతంగా పానుభూతితో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాను. కేరళపై చర్చ విరామతీర్మానంలోకాక ప్రత్యేకంగా జరగాలి. దానికి మేము కాదంటే, పారిదృపితో వ్యవహరిస్తున్నట్లు మాపై ఆరోపణ చేయవచ్చు."

చర్చ ప్రశాంతంగా, సమగ్రంగా, ఆవేశాలు లేకుండా జరగాలనీ, రాజ్యాంగ సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని సభ్యులు వ్యవహరించాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రయత్నిస్తే ఫలితం

ఏదో ఉద్యోగంలో ఉంటూ, అది నచ్చలేదని, జీతం సరిపోవటంలేదని, విచారించి లాభంలేదు. అభివృద్ధికి పద్ధతులు తెలుసుకొని ప్రయత్నించేస్తే ఫలితముంటుంది. అందుకు మీరు ఎ. యస్. మూర్తి, యం.ఏ., బి.యల్. వారు వ్రాసిన 'ఉద్యోగ దర్శిని' అనే పుస్తకాన్ని వెంటనే చదవాలి. ఈ క్రింది వివరాలు చూడండి

పాపులలో ఉద్యోగులు

కొందరు సేల్స్‌మేన్‌లుగానో, గుమాస్తాలుగానో బట్టల కొట్లలో లేక యితర కొట్లలో చాలా కాలంనుంచి పనిచేస్తూ కూడ తక్కువ జీతాలలోనే ఉంటారు. ఉన్న చోటనే ఎక్కువ కాలం ఉంటే పెద్ద జీతాలివ్వరు. మీ యీ పాత అనుభవానికి కొత్త చోట ఎక్కువిస్తారు. వివరాలు ఉద్యోగ దర్శినిలో తెలుసుకోండి.

ప్రయివేటు ఉద్యోగాలు

కి కివంచన లేకుండా ప్రయివేటు కంపెనీలలోను, వరక సంస్థలలోను, నిజాయితీగా ఎంతకాలం పనిచేస్తున్నా సంతృప్తిచేవారుండరు. తగిన ప్రోత్సాహం దొరకదు. మీ శ్రమకు తగిన ప్రతిఫలం పొందటానికి మార్గాలు ఉద్యోగ దర్శిని చదివి తెలుసుకోండి.

పెద్ద జీతాలు కావాలంటే

పని నేర్చిన చోట, మదింపు తక్కువుంటుంది. తక్కువ జీతంలో ప్రవేశించిన తరువాతి, అనుభవం ఎక్కువయినా, కష్టపడి ఎంత పని చేస్తున్నా యజమానులకు, జీతం ఎక్కువచేద్దామని ఉండదు. ఆ పాత అనుభవానికి పెద

గంటల పంచాంగం

నిలంబనామసం॥అధిక శ్రావణ బ॥ త్రియో॥ 1958 సం॥ ఆగస్టు 13 బుధవారం బు॥ త్రియోదశి 18-24 పున 14-21 వ్యం॥ 21-57 ల 26-28 కు.

భు॥ చతుర్దశి ఆగస్టు 14 గురువారం సు॥ చతుర్దశి 11-28 పున్య 18-9 వ్యం॥ రా॥ 1-8 ల 2-33 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరియని యొనరించిన
వరవర యుపాయము తన మనంబున కగు దా
పొరులకు పని సేయుటనికి
కరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము

నిలంబనామసం॥అధిక శ్రావణబ॥ త్రియో॥

బుధవారం

పాకిస్తాన్ ప్రధాని సూచనలు

సరిహద్దుసంఘటనలను నివారించడానికి ప్రయోజనకరమైన చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ ఫిరోజ్‌ఖాన్‌నూన్ భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు విజ్ఞాపనలను పంపుతూనే వున్నారు. అస్సాం సరిహద్దుల్లో సంఘటనలు జరుగుతూనే వున్నవి. ఈ సంఘటనలకు బాధ్యత పూర్తిగా భారతసైనికదళాలదేనని, పాకిస్తాన్ సైనికులు కేవలం ఆత్మరక్షణకొరకు మాత్రమే కాల్పులు జరుపుతున్నారని శ్రీ ఫిరోజ్‌ఖాన్‌నూన్ వాదించడం సహజమే. ఈ వాదం సహేతుకము కానప్పుడు, అధికార ప్రకటనలు యదార్థ విషయాలకు పూర్తిగా విరుద్ధంగా వున్నప్పుడు, పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఈ వైరుధ్యాన్ని గుర్తించనప్పుడు ఏ స్థాయిలో సంప్రతింపులు జరిగినా ప్రయోజనము వుండదు. కాశ్మీరు వ్యవహారాన్నేగాదు, కాల్వల నీటి తగాదానేగాదు, భారత - పాకిస్తాన్‌ల సఖ్యత, సామరస్య సంబంధాల పెంపుదలకు ప్రతిబంధకంగా వున్న ఏ సమస్యా పరిష్కారానికైనా ముఖాముఖి సంప్రతింపులు జరపడానికి సిద్ధంగావున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పాకిస్తాన్ ప్రధాన మంత్రికి తెలియజేస్తూనే వచ్చారు. పాకిస్తాన్ ప్రధానమంత్రే విషయాలను గ్రహింపలేక, ఏ సమస్యలపై సంప్రతింపులు జరపాలో నిర్ణయించుకోలేక సంప్రతింపులను గురించి భారత ప్రధాన మంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించడంతోనే తృప్తి చెందుతున్నారు.

క్రిందటి వారం రోజులుగా అస్సాం - పాకిస్తాన్ సరిహద్దున జరుగుతూవున్న సంఘటనల పట్ల ఆందోళనను వెల్లడిస్తూ పాకిస్తాన్ ప్రధానమంత్రి లండన్ నుంచీ శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు. పాకిస్తాన్ అధికారులు అందజేసిన వార్తలనుబట్టి వీరు ఈ లేఖ వ్రాసినారనే విషయంలో సందేహంలేదు. స్థానిక అధికారులు సరియైన సలహా ఇచ్చియుండలేదని శ్రీ నెహ్రూ శ్రీ నూన్ లేఖకు పంపిన సమాధానంలో తెలియజేశారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి భారత ప్రధాన మంత్రి సమాధానాన్ని అంగీకరించలేదు. సిల్చెట్ - కచార్ సరిహద్దున సుమారు ప్రాంతంలో క్రిందటి ఆదివారం అంతా పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించినట్లు భారతీయ అధికారులు వెల్లడించారు. కేవలం ఆత్మరక్షణకొరకు, భారతీయ సైనికులు జరిపిన కాల్పులకు ప్రతీకారంగా పాకిస్తాన్ సైనికులు ఈ కాల్పులను సాగించినట్లు పాకిస్తాన్ అధికారులు వాదిస్తున్నారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ ఫిరోజ్‌ఖాన్‌నూన్ ఈ విషయాలనే భారత ప్రధాన మంత్రికి తెలియజేశారు.

సరిహద్దు సంఘటనలపై సంప్రతింపులు ప్రారంభం కావడానికి అయినా ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవు. మూడు నాలుగు మాసాలనుంచీ అస్సాం సరిహద్దున పాకిస్తాన్ సైనికులు కాల్పులను సాగిస్తూనేవున్నారు. సరిహద్దును అతిక్రమించి భారత భూభాగాన్ని ఆక్రమించుకుంటూనే వున్నారు. అధికారుల స్థాయిలో సరిహద్దు సంఘటనలను నివారించడానికి, కాల్పులను విరమింపచేయడానికి సంప్రతింపులు జరుగుతూనే వున్నవి. అధికారులు ఒడంబడికలను కుదుర్చుకుంటూనే వున్నారు. తిరిగి సరిహద్దు సంఘటనలు జరుగుతూనే వున్నవి. ఈ సరిహద్దు వ్యవహారాలకు స్థిరమైన పరిష్కారానికి ఏ స్థాయిలో సంప్రతింపులు జరిగినప్పటికీ అంత ప్రయోజనం ఉండదని క్రిందటి మూడు నాలుగుమాసాల అనుభవంవల్ల స్పష్టమౌతున్నది. అయినప్పటికిని పాకిస్తాన్ ప్రధానమంత్రి సూచనప్రకారం సంప్రతింపులు సాగించడానికి శ్రీ నెహ్రూ సుముఖంగా వున్నారు; సిద్ధంగా వున్నారు. ఈ సంప్రతింపులు ప్రారంభం కావడానికి పూర్వం అధికారుల స్థాయిలో కాల్పుల విరమణ, సరిహద్దుల అతిక్రమణపై తాత్కాలిక ఒప్పందం కుదరడం అవసరం. పాకిస్తాన్ యదార్థ విషయాలకు పూర్తిగా విరుద్ధంగా వున్నప్పుడు, పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఈ వైరుధ్యాన్ని గుర్తించనప్పుడు ఏ స్థాయిలో సంప్రతింపులు జరిగినా ప్రయోజనము వుండదు. కాశ్మీరు వ్యవహారాన్నేగాదు, కాల్వల నీటి తగాదానేగాదు, భారత - పాకిస్తాన్‌ల సఖ్యత, సామరస్య సంబంధాల పెంపుదలకు ప్రతిబంధకంగా వున్న ఏ సమస్యా పరిష్కారానికైనా ముఖాముఖి సంప్రతింపులు జరపడానికి సిద్ధంగావున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పాకిస్తాన్ ప్రధాన మంత్రికి తెలియజేస్తూనే వచ్చారు. పాకిస్తాన్ ప్రధానమంత్రే విషయాలను గ్రహింపలేక, ఏ సమస్యలపై సంప్రతింపులు జరపాలో నిర్ణయించుకోలేక సంప్రతింపులను గురించి భారత ప్రధాన మంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించడంతోనే తృప్తి చెందుతున్నారు.

క్రిందటి వారం రోజులుగా అస్సాం - పాకిస్తాన్ సరిహద్దున జరుగుతూవున్న సంఘటనల పట్ల ఆందోళనను వెల్లడిస్తూ పాకిస్తాన్ ప్రధానమంత్రి లండన్ నుంచీ శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు. పాకిస్తాన్ అధికారులు అందజేసిన వార్తలనుబట్టి వీరు ఈ లేఖ వ్రాసినారనే విషయంలో సందేహంలేదు. స్థానిక అధికారులు సరియైన సలహా ఇచ్చియుండలేదని శ్రీ నెహ్రూ శ్రీ నూన్ లేఖకు పంపిన సమాధానంలో తెలియజేశారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి భారత ప్రధాన మంత్రి సమాధానాన్ని అంగీకరించలేదు. సిల్చెట్ - కచార్ సరిహద్దున సుమారు ప్రాంతంలో క్రిందటి ఆదివారం అంతా పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించినట్లు భారతీయ అధికారులు వెల్లడించారు. కేవలం ఆత్మ

కేంద్రప్రభుత్వ వైఖరి

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ పూర్తిగా వ్యవసాయంమీదఆధారపడివున్నది. అతివృష్టి, అనావృష్టి లేక పంటలు బాగా పండినంతకాలం రాష్ట్రప్రభుత్వ జరుగుబాటుకు ఇబ్బంది ఏమీ వుండదు. కొత్త జలాశయాలను ఎన్నింటిని ఏర్పాటుచేసినా, పాత జలాశయాలన్నింటినీ మరమ్మతు చేసి, వాటిని పూర్తి వినియోగంలోకి తీసుకువచ్చినా, కేవలం వర్షాల మీదనే ఆధారపడివున్న భూములు వుండకతప్పదు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ వ్యవసాయం మీదనే ఆధారపడి వున్నంతకాలం రాష్ట్రసమగ్ర, సర్వతోముఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయలేదు. ఉన్నకొద్ది అవకాశాలను వినియోగించుకుని కృషిచేయకలిగినా ఆ కృషి అత్యల్పంగానూ, కృషి ఫలితం అతిస్వల్పంగానూ ఉంటుంది. దేశ అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణపై ఆధారపడివున్నట్లే రాష్ట్ర అభివృద్ధి కూడా. ఇది వరకే ఏర్పడివున్న పరిశ్రమల విస్తరణ మీదా, కొత్త పరిశ్రమల స్థాపనమీదా ఆధారపడివుంటుంది. కొత్తపరిశ్రమల స్థాపనకు కేంద్రప్రభుత్వ సహాయము సహకారము అత్యంతావశ్యకము.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమల స్థాపనకు కేంద్రప్రభుత్వ ప్రోత్సాహం ఇంతవరకూ లేదనే చెప్పాలి. కేంద్రప్రభుత్వ వైఖరి చాలా అసంతృప్తికరంగా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అనేకమార్లు ప్రకటించారు. ప్రదేశ్ శాసనసభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నరు శ్రీ సచార్ ఆంధ్ర పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కేంద్రప్రభుత్వ వైఖరి చాలా అసంతృప్తికరంగా వున్నదని అన్నారు. వ్యవసాయోత్పత్తిని వృద్ధిచేయడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలించినవని, ఆహారధాన్యాల ఉత్పత్తిలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగా వున్నదని శ్రీ సచార్ వివరించారు. మొత్తంగా చూస్తే గవర్నరు ప్రసంగం ఉత్సాహకరంగానూ లేదు; నిరుత్సాహకరంగానూ లేదు. భవిష్యత్తును గురించి ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏమీలేదని మాత్రం స్పష్టం చేస్తున్నది. పరిస్థితి ఆ మాత్రంగానైనా వున్నందుకు రాష్ట్రప్రభుత్వాన్ని అభినందింపవచ్చును.

ఆంధ్రలో పరిశ్రమల విషయంలోనే కాక, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలోనూ కేంద్రప్రభుత్వ వైఖరి, ప్రణాళికా సంఘం వైఖరి అంతతృప్తికరంగా లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ధనం మంజూరు చేయడంలోనూ, దర్యాప్పు పూర్తి అయి నిర్మాణానికి సిద్ధంగా వున్న ప్రాజెక్టులను ఆమోదించి ధనం మంజూరుచేసే విషయంలోనూ ప్రణాళికాసంఘం రాష్ట్రప్రభుత్వానికి తగినంత ప్రోత్సాహం ఇవ్వడంలేదు. అవసరమైనంత సహాయం చేయడంలేదు. ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ వెనుకపడివున్న దేశాలపట్ల అభివృద్ధి చెందిన పశ్చిమ రాజ్యాల వైఖరి ఎలా వుంటున్నదో ఆంధ్రప్రదేశ్ అవసరాలపట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి అలాగే వుంటున్నవి.

కృష్ణా, గోదావరి జలాల వినియోగానికి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి రాష్ట్రప్రభుత్వం ఎన్నో పథకాలను తయారు చేసింది. ప్రణాళికా సంఘము, కేంద్రప్రభుత్వము సమ్మతించితే వెంటనే నిర్మాణాన్ని ప్రారంభింపవచ్చును. గవర్నరు ప్రసంగంపై రాష్ట్రశాసనసభల్లో జరిగే చర్చ పర్యవసానంగా కేంద్రప్రభుత్వ వైఖరిలోనూ, ప్రణాళికా సంఘం దృక్పథంలోనూ మార్పు రాగలదని విశ్వసిస్తున్నాము.

శ్రీ తాఖత్‌మల్ జైన్

కాంగ్రెస్ కార్యదర్శిగా పదవి స్వీకరణ

భోపాల్, ఆగస్టు 11: మధ్యప్రదేశ్ పరిశ్రమలు వాణిజ్యాల మంత్రి శ్రీ తాఖత్ మల్ జైన్ ఆగస్టు 19 వ ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శిగా పదవీ స్వీకరణచేస్తారు.

ఆగస్టు 17 వ గంగాజలం ట్రస్టు సమావేశానికి పూజా వెళ్లేలోగానే రాష్ట్రమంత్రి పదవికి రాజీనామా ఇస్తానని శ్రీ జైన్ చెప్పారు. శ్రీ జైన్ ప్రణాళికా సంఘం సభ్యులుగా వున్నారు. రాయబరేలీ పార్లమెంటు కాంగ్రెసు కార్యదర్శిగా పని చేశారు.

సైప్రస్ సమస్య

గ్రీసు టర్కీలతో చర్చలపై మాక్మిలన్ వ్యాఖ్య

నికోసియా, ఆగస్టు 11: "ఏథెన్స్‌లోను అంకారాలోను జరిపిన చర్చలు నాకు ఉత్సాహం కలిగిస్తున్నవే కాని నిరుత్సాహకరంగా లేవని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరులతో గోష్ఠిలో శ్రీ మాక్మిలన్ ఇలా చెప్పారు: "ఎన్ని చిక్కులు తొలగించినా రెండు విషయాలు మాత్రం అత్యంత ప్రధానమైనవి. శాంతి పునరుద్ధరించడం వైమన్యం అంతం చేయడం మొదటిది. పరస్పర విరుద్ధమైన పరిష్కార మార్గాలు కొంతి కాలం వరకు విస్మరించి సైప్రస్ ప్రజల క్షేమం కొరకు నిర్మాణాత్మకమైన కృషి సాగించడానికి తగిన వ్యవధి రెండవది.

"ఈ రెండు అంశాలపైన మనం అంగీకారం కుదుర్చుకోగలిగితే చాలా గొప్ప విషయం."

ఉభయ వర్గాల నాయకులకు ఆహ్వానం

ప్రభుత్వ భవనంలో ఉంటున్న శ్రీ మాక్మిలన్‌ను కలుసుకోవడానికి రావలసినదని సైప్రస్‌లోని గ్రీకుల నాయకులను తుర్కుల నాయకులను ఆహ్వానించారు.

ప్రభుత్వం ఆహ్వానించిన గ్రీకునాయకులు నికోసియా మేయరు డాక్టర్ థెమిస్టాక్లీస్ డెర్వీస్, ఉత్తర సైప్రస్‌లోని కిరేనియా మేయరు శ్రీ సి. డిమిట్రియేడ్స్ తుర్కుల నాయకులు డా॥ ఫాదిల్ కుట్చుక్, శ్రీ రౌఫ్ డెంక్తాష్. తుర్కుల నాయకులకు ముందుగా ప్రభుత్వ భవనానికి రావలసినదని గ్రీకుల నాయకులను ఆహ్వానించారు.

సమితిలో గ్రీసు కొత్త తీర్మానం

ఏథెన్స్, ఆగస్టు 11: సైప్రస్ సమితి సాధారణ సర్వసభ్య సమావేశంలో సైప్రస్ విషయంలో కొత్త తీర్మానం ప్రవేశపెట్టడానికి గ్రీసు ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని ఇక్కడ గ్రీసు ప్రధానితో జరిపిన చర్చలలో "సమాధాన పడడానికి ఎంతో అవకాశం ఉన్నదో అంతమట్టుకు గ్రీసు ప్రయత్నించిన" దని ఇక్కడి అధికార వర్గాలవారు చెప్పారు.

కొత్త తీర్మానం ఏరూపం ధరించేది తెలియదు. "తమ భవిష్యత్తు తామే నిర్ణయించడానికి ప్రపంచ ప్రపంచ ప్రజలకు ఉన్న హక్కును సైప్రస్ ప్రజలకు వర్తింపజేయా"లంటూ క్రిందటి సమావేశంలో గ్రీసు ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది.

అధికార వర్గాలవారు ఇలా చెప్పారు: శ్రీ మాక్మిలన్ విధానానికి అనుగుణంగా సాధ్యమైనంతవరకు మూడైఖరి మార్చుకొని సమాధాన పడడానికి ప్రయత్నించాము. సైప్రస్‌లో యుద్ధ విరమణ సంధికాలం పొడిగించవలసిన అవసరం అంగీకరించాము. సైప్రస్ సమస్యను అంతిమంగా పరిష్కరించడానికి తగిన వాతావరణం నెలకొల్పే నిమిత్తం ఏడు సంవత్సరాల పాటు ఇప్పటి వ్యవస్థ కొనసాగించడానికి ఒడంబడాము.

"మేము కోరేదల్లా తాత్కాలిక ఒప్పందంలోనుంచి విభజన అన్న మాటను తొలగించాలనే"

"తమ భవిష్యత్తు నిర్ణయించుకొనే హక్కు సైప్రస్ ప్రజలకు ఇవ్వాలనే కోరికను తాత్కాలికంగా ఉపసంహరించడానికి గ్రీసు ప్రభుత్వము, ఆర్చిబిషప్ మకారియోస్ కూడా అంగీకరించారు."

సైప్రస్ సమస్యను సమితిలో చర్చకు తీసుకొని వచ్చే నిర్ణయాన్ని ఆర్చిబిషప్ మకారియోస్ కూడా అంగీకరించారు.

ఆగస్టు 16 వ తేదీలోగా చర్చనీయాంశాల పట్టికలో సైప్రస్ సమస్య చేర్చమని సమితిలోని గ్రీసు శాశ్వత ప్రతినిధిని అడిగించారు.

గ్రీసు విదేశాంగమంత్రి శ్రీ ఎవెరాఫ్ నిన్న ఆర్చిబిషప్ మకారియోస్‌తో చర్చలు జరిపారు.

కేరళలో విషభోజన మరణాలు

విచారణ సంఘం సిఫార్సుల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కేరళలో విషభోజన మరణాలూగూర్చి విచారణ సంఘం సిఫార్సులను భారతప్రభుత్వం ఆమోదించినట్లు ఇవ్వాళ లోక్ సభలో శ్రీ డి. పి. కర్మార్కర్ తెలియజేశారు.

ఫోలిడాల్‌ను అజాగ్రత్తగా నిల్వ చేసినందున ఎస్. ఎస్. కైపింగ్ లోని ఆహారపదార్థాలు విషతులమైనవి అయినవాయని విచారణ సంఘం అభిప్రాయపడింది.

దీనిలో బాధ్యులెవరూగూర్చి తమ అభిప్రాయాలను కోరి, బొంబాయి ప్రభుత్వానికి తెలియజేసినట్లు మాదా శ్రీ కర్మార్కర్ తెలియజేశారు.

ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి విమర్శ

శాసనసభలో గాలి దుమారం

హైదరాబాదు, ఆగస్టు 12:— గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞత చెప్పే తీర్మానంపై శాసనసభలో ఇవాళ్ళ చర్చజరిగిన సందర్భంలో కిందటి నెల 28 న ప్రతిపక్ష పక్షాలను గురించి ముఖ్యమంత్రి అన్నమాటలపై కొంతగాలి దుమారం లేగినది. ముఖ్యమంత్రి చేసిన ప్రసంగానికి స్వతంత్ర శాసన సభ్యుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అభ్యంతరం చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా నిందించడం తన ఉద్దేశం కాదనీ, రాజకీయమైన ఉద్దేశపూరితమైన ప్రసంగంలో స్వతంత్ర సభ్యులను గురించి తాను మాట్లాడాననీ, ఎవరినీ నొప్పించడం తన ఉద్దేశం కాదనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పారు. కొంతసేపు వాదోప వాదాలు జరిగినవి. చివరికి "ఇది ముఖ్యమంత్రి వారి మిత్రులు శ్రీ సుబ్బారెడ్డి బయట సర్దుబాటు చేసుకోవలసిన వ్యవహారం" అని సభాపతి శ్రీ కాళేశ్వరరావు సలహా చెప్పారు.

శాసనసభ్యుని కారాగార వాసం

హత్యా నేరారోపణపై: శాసనసభలో వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 11: శాసన సభలో సోషలిస్టుపక్షం సభ్యుడైన శ్రీ గోపిడి గంగారెడ్డిని, హత్యా నేరారోపణపై జూలై 17-న పోలీసులు అరెస్టు చేశారని సభాపతి శ్రీ ఎ. కాళేశ్వరరావు ఇవ్వాళ శాసనసభలో ప్రకటించారు. శ్రీ రెడ్డి ఇప్పుడు నిజామాబాద్ జైలులో వున్నారనికూడా తెలిపారు.

శాసనసభ - సమావేశాలు

ఈ నెల 23 దాకా జరుగుతవి

హైదరాబాదు, ఆగస్టు 12:— ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రశాసనసభ సమావేశాలు ఈ నెల 23 వ తేదీలోపూర్తి కావచ్చని ఇవ్వాళ్ళ శాసనసభలో సభాపతి శ్రీ కాళేశ్వరరావు చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిబంధనావళి సవరణ బిల్లు ఈ నెల 14 వ శాసనసభలో పరిశీలనకు వస్తుంది. భూమి సంస్కరణలబిల్లు ఈ నెల 10 వ పరిశీలనకు వస్తుంది. ఈ సమావేశాల ఆఖరిరోజున అవధికార తీర్మానాలను శాసనసభ పరిశీలిస్తుంది.

కేంద్ర అమ్మకంపన్ను చట్టం

సవరణ బిల్లులో స్వల్పమైన మార్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కేంద్ర అమ్మకంపన్ను చట్ట సవరణబిల్లుపై పరిశీలక సంఘపు నివేదికను, ఆ సంఘాధ్యక్షులు శ్రీ ముకుందీలాల్ ఇవ్వాళ్ లోక్ సభ సభ్యులకు అందజేశారు.

పరిశీలకసంఘం ఈ బిల్లులో రెండు స్వల్పమైన సవరణలు చేసింది. మొదటిది: భవన నిర్మాణ కాంట్రాక్టుల అమలుకు సంబంధించిన క్లాజులో, "వస్తువుల అమ్మకం" ప్రస్తావనను తొలగించివేయడం, భవన నిర్మాణం కాంట్రాక్టు నియమంలో సామగ్రి సప్లయి చేస్తే, కంట్రాక్టరుకు ఆసామగ్రి అమ్మినట్లు కాదనీ, అందుచేత ఆసామానుపై అమ్మకంపన్ను విధించే అధికారం శాసన సభకు లేదని ఈమధ్య సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు నను సరించి, ఈ కొత్తబిల్లులో వస్తువుల అమ్మకం ప్రస్తావన తొలగించడమైంది.

రెండవది: "వ్యాపారస్థులం" నిర్వచనంలో ఏజెంటు వ్యాపారంచేసే స్థలం కూడా చేర్చడం. వర్తకుడు, ఏజెంటు ద్వారా తన వ్యాపారాన్నే నిర్వహిస్తాడుగనుక, ఏజెంటు వ్యాపారంచేసే చోటునుకూడా, ఈ నిర్వచనంలో చేర్చాలని పరిశీలక సంఘం సూచించింది.

ఈసంఘ సభ్యుడు శ్రీ బి. ఎల్. దండీ రిజర్వుకొని వర్తకులనుండి నూటికి 7 వంతులచొప్పున వసూలు చేయవలసిన అమ్మకంపన్నును, నూటికి 5 వంతులకు తగ్గించాలని అర్థించారు. శ్రీయుతులు రామశరణ్, రాధారమణి, తిమ అసమ్మతి నివేదికలో అభ్యర్థనను బలపర్చారు. శ్రీయుతులు కె. కె. వారియర్, పి. వి. నాయర్ వారాపత్రికలపై అమ్మకంపన్ను తగదని, ఈ బిల్లాన్ని వాటికి వర్తింపచేయరాదని సూచించారు.

తంతితపాలా శలవు

మద్రాస్, ఆగస్టు 12: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వ తేదీ తపాలా కార్యాలయ శెలవు ఇవ్వారు. ఆరోజున ఉదయం 11-30 లకు మాత్రం ఒకసారి ఉత్తరాల బట్వాడా చేస్తారు. ఉదయం 8 నుంచి 10 వరకూ మధ్యాహ్నం 3 నుంచి 5 వరకూ స్టాంపులను అమ్ముతారు.

"పంటలు పండకపోతే ప్రభుత్వానికి నష్టమే"

రెవెన్యూ మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 12: పంటలు పండకపోతే జిల్లాకు దాదాపు రు 2 కోట్ల చొప్పున శిస్తును కోల్పోవలసి వస్తుంది కనుక సాధ్యమైతే పంటలు పండకుండ పోయేస్థితిని నివారించాలని ప్రభుత్వం చాలా అభిలషిస్తోందని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఇవాళ్ళ శాసనసభలో అన్నారు.

రాయలసీమ, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో వర్షాభావస్థితిని ప్రభుత్వం దృష్టికి తెస్తూ శ్రీయుతులు భాటం శ్రీరామమూర్తి, పి. అప్పారావుగారలు ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానాలకు సమాధానంగా రెవెన్యూమంత్రి పైన వివరించిన సమాధానం చెప్పారు. మంత్రి ఇంకా ఇల్లా అన్నారు: "రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఇంతవరకూ వానలు కురవనిమాటనిజమే. ప్రభుత్వానికీ, ప్రజలకూ చాలా ఆందోళనగా ఉన్నది. అయితే వానలు కురిసి పరిస్థితి బాగుపడే వ్యవధి ఇంకా ఉన్నది. వానలు కురిసే తరణం మించిపోలేదు."

"వానలు అసలు కురవనే కురవకపోతే సహాయ యేర్పాట్లు ప్రభుత్వం చేయవలసివస్తుంది. పంటలు పండకపోతే జిల్లాకు దాదాపు రు. 2 కోట్ల చొప్పున శిస్తు ప్రభుత్వం నష్టపడవలసివస్తుంది కనుక సాధ్యమైతే పంటలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితిని నివారించాలని ప్రభుత్వమే ఎక్కువగా అభిలషిస్తోంది. వాస్తవ పరిస్థితులను గురించి ముఖ్యంగా, పశువులమేత కొరత స్థితిపై జిల్లాకలెక్టర్ల వద్దనుంచి ప్రభుత్వం ఇప్పటికే సమాచారం తెప్పించింది. ఈ సమస్యపై స్వల్ప వధి ప్రశ్న అడిగదలచినట్లు తెలియజేశారు. ఆ ప్రశ్నకు సమాధానంచెప్పే సందర్భంలో ప్రభుత్వం తరఫున ఒక ప్రకటన చేస్తాను."

విరామతీర్మానాలను ప్రతిపాదించడానికి సభాపతి అనుమతి నిరాకరించారు. తెనాలి పురపాలక సంఘాన్ని రద్దుచేసిన వ్యవహారంగురించి, హైకోర్టులో 'రిట్' దాఖలయింది. కనుక ఆ వ్యవహారాన్ని పరిశీలించడం కోర్టు ధిక్కరణ అవుతుందనే కారణాన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించదలచిన విరామతీర్మానానికూడా సభాపతి అనుమతిని నిరాకరించారు.

హనుమంతరావు సంఘం సిఫార్సులపై ప్రభుత్వం చేసిన నిర్ణయాల ఫలితంగా యేర్పడిన స్థితిని చర్చించాలని కోరుతూ శ్రీ పి. నరసింగరావు ప్రతిపాదించదలచిన విరామతీర్మానం ఈ నెల 18 వ శాసనసభలో పరిశీలనకు వస్తుందని సభాపతి ప్రకటించారు.

పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం

రాష్ట్రాలకుకేటాయింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పారిశ్రామిక గృహ నిర్మాణ పథకాన్ని గురించి లోక్ సభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ఒక ప్రశ్నకు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ అనిల్ కె. చందా లిఖితంగా జవాబిస్తూ, 1958-59 లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన ఆర్థిక సహాయం, వాటికి కేంద్రం కేటాయించిన రుణాలు, సబ్సిడీల వివరాలను తెలియజేశారు.

ఈ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 80 లక్షల సహాయాన్ని మద్రాసు ప్రభుత్వం 80.77 లక్షలను కోరాయి. ఆంధ్రకు కేంద్రం ఋణంగా రు 15 లక్షలు, ఉచితంగా రు 12 లక్షలు కేటాయించారు. మద్రాసుకు ఋణంగా రు 10.80 లక్షలు, ఉచిత సహాయంగా రు 8.2 లక్షలు ప్రత్యేకించారు.

సంపాదకునకు లేఖలు

కృష్ణానది వరదలవల్ల నష్టపోయిన రైతులు

ఆర్యా, ఇటీవల కృష్ణానదికి రెండు పర్యాయములు వరదలు వచ్చినందువలన, మూడవసారి పేనిన కరకట్ట పూర్తికానందువల్ల, వరదలవచ్చిన సుమారు 50 గ్రామాలలో రైతులు పడే బవలమీద ప్రయాణాలు చేస్తున్నారు. పశువులమేత కరువై పరిసర గ్రామాలకు కొందరు వలసలుపోతూ నానా బాధలు పడుతున్నారు. సుమారు 50 వేల యకరాలలో వేసిన పైరు కనగ, జొన్న పైరులు, కూరగాయల తోటలు, బీడులు మునిగి పొయ్యాయి. కృష్ణాయపాలెం టిప్ నీటి పారుదల ప్రాజెక్టు ఆయకట్టు సుమారు 700 ఎకరాలకు పరిపోయే పరిస్థితి సమూలంగా మునిగిపోయింది. చెరువులక్రింద వేసిన పరిపారుకూడా మునిగిపోయి నందువల, ప్రస్తుతం నారు కావలసినవారు ఎకరానికి రు 50 చొ॥న కొని వేయవలసి వస్తోంది.

ఈ పరిస్థితులలో పేదరైతులను, లోగడ ప్రభుత్వంవద్ద తీసుకున్న ఎరువుల అప్పులను ఇతర అప్పులను చెల్లించమని కరణాలు, మునసబులు ప్రభుత్వం పరిడిపై నిర్బంధిస్తున్నారు. ఋణాలు చెల్లించలేని రైతుల ఆస్తులను జప్తుచేస్తున్నారు. పంటలుపోయి, పరిపార్లు సమూలంగా పాడై, దిక్కుతోచక రాయపూడి, పోరుపాలెం, లింగాయపాలెం, పుష్పాండాయపాలెం, వెలగపూడి, హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, అబ్బరాజుపరిపాలెం, మల్కాపురం, మందడం, వెంకటపాలెం పెనుమాక, యర్రబాలెం, నేలూరు, చేపూడి, కురగల్లు, వినగోలు, కాకమూరు, పుండ్రవలి, తాళ్లూరు పాలెం, మోదుగపెంకటపాలెం, గ్రామాల రైతులు సహాయంకోసం ఎదురుచూస్తున్నారు.

మెట్ట గ్రామాలలోనేగాక, కృష్ణాయపాలెం, మందడం, పెనుమాక, వెంకటపాలెం, నేలూరు, చేపూడి, యర్రబాలెం, గ్రామాలలోని రైతులుకూడా నష్టపడి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీరందరికీ వెంటనే పశువులమేత, రాకపోక సౌకర్యములు, అహార పదార్థములు, లభింపజేయటం అవసరం.

వరదలవల నష్టపడినవారు తిరిగి పైరులు వేసికొని, ఫలసాయం చేతికి వచ్చేపర్యంతం, ఎరువులఅప్పులు, ఇతర ఋణములు వసూలుచేయరాదు. రైతుల దుస్థితిని ప్రభుత్వం గురించి పరిశీలించి కార్యాలను కలిగించాలని ప్రార్థిస్తున్నాను.

మంగళగిరి, వి. యస్. స్వామి.

మార్కాపురంతాలూకాలో కరువు పరిస్థితులు

ఆర్యా, మార్కాపురం తాలూకా రాయలసీమ జిల్లాలలో నిన్న మొన్నటి వరకు అప్పులు కొన్నవి కనుక రైతులు బాగా అనుభవించి పడుతున్నారు. ముఖ్యంగా చదువురాని పడిన పరి పైరుకు వారు జారై మూసలలో చేసిన ఎడల పంటలు పస్తున్నవి. మరుంగు "ఫీల్డుమన్" దగ్గర దిగా పండు సు. ఈ సంవత్సరము జూన్ జారై మాసాలలోకాని ఆగస్టు మాసములోకాని వర్షాలు లేనందున ఈ తాలూకాలో ముఖ్యపంటలైన మొదటి పరి పెట్టుటకు వీలులేకపోయినది. ఇక మీదట వర్షాలు పడినప్పటికి మొదటి పంట పెట్టుటకు వీలులేదు. రెండవ కారు జనవరినెలకు రైతులు పూర్తి వుండవలసి వచ్చును. పంట ఏప్రిలు నెలలో వచ్చును. అంతివరకు యీ తాలూకా క్షామమునకు గురికావలసి వచ్చును.

పశువులకు మేతలేనందున క్షీణించిపోయినవి. బావి ఆధారములతో కనిష్టులు తోలి పండించు పంటలు, చీ

సమితిలో లెబనాన్ ప్రాతినిధ్యం: మాలిక్ పట్ల ప్రాతికూల్యం

పోరాటం తిరిగి ప్రారంభించగలమని ప్రతిపక్షనాయకుని ప్రకటన

బెయిరూట్, ఆగస్టు 11: లెబనాన్ ప్రజల అభినుతాలకు విరుద్ధంగా ఐక్యరాజ్యసమితి ఆమోదించే తీర్మానాలను అధ్యక్షుడు శ్రీ ఛామోన్ ఆధ్వర్యాన ఉన్న ప్రభుత్వం అంగీకరించే పక్షంలో దేశంలో పోరాటం పునఃప్రారంభమౌతుందని ఐక్యజాతీయ ప్రతిపక్ష సంఘటన నాయకుడు శ్రీ సయీబ్ సలామ్ ఈవేళ హెచ్చరించారు.

సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి పంపే ప్రతినిధివర్గంలో సభ్యుడుగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఛార్లెస్ మాలిక్‌ను నియమించడాన్ని శ్రీ సలాం ప్రతిఘటించారు.

లెబనాన్ అంతరంగిక వ్యవహారాలలో సిరియా పెడ్డయోత్తున జోక్యంచేసుకొన్నట్లు ఆరోపించడానికి, సెవ్యాలను పంపమని అమెరికాను కోరడానికి అయనే కారణమని ప్రతిపక్షంవారు విశ్వసిస్తున్నారు.

లెబనాన్ మంత్రివర్గం ఈ వేళ పనూ వేళపై సమితిలో పాల్గొనే ప్రతినిధివర్గాన్ని నియమించే సమస్యను పరిశీలించినట్లు తెలుస్తున్నది. లెబనాన్ ప్రతినిధివర్గంలో మాజీ విదేశాంగమంత్రి శ్రీ ఛార్లెస్ హెలో, ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల సంఘాధ్యక్షుడు శ్రీ ఫిలిప్ తాక్లా ఉంటారని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు. శ్రీ హెలో లెబనాన్ తటస్థవిధానం అనుసరించాలని కోరుతున్న వారిలో ప్రముఖులు. ఈ ఇద్దరిని ప్రతినిధివర్గ సభ్యులుగా నియమించ సంకల్పించడంతో తటస్థవిధానంవైపు లెబనాన్ ప్రభుత్వం మొగ్గుతున్నదని వారు భావిస్తున్నారు.

ఛామోన్, చీహాబ్‌ల నిర్ణయం

లెబనాన్ ప్రతినిధుల నియామకాన్ని అధ్యక్షుడు శ్రీ ఛామోన్, సూత్రధారి అధ్యక్షుడు జనరల్ చీహాబ్ లపయుక్త నిర్ణయానికి విడిచిపెట్టడానికి మంత్రులు అంగీకరించినట్లు తెలుస్తున్నదని రాయిటర్ విలేఖరి పంపిన వార్తలో ఉన్నది.

లెబనాన్ తిరుపున రెండు 'బోటు' ప్రతినిధివర్గాలు న్యూయార్కుకు వెళ్ళకుండా చేయడానికి అంతిమంగా ప్రతిపక్ష సభ్యులలో ఒకరిని చేర్చుకొనడానికి ప్రభుత్వం అంగీకరించవచ్చునని కూడా తెలుస్తున్నది. అవాడు ప్రతినిధివర్గంలో డాక్టర్ మాలిక్ ఉండడానికి ప్రతిపక్షం కూడా అంగీకరించవచ్చునని అయితే ఆయన ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించడానికి మాత్రం ప్రతిపక్షం సమ్మతించదని ఇక్కడివారు భావిస్తున్నారు. ప్రతినిధివర్గ నాయకుడుగా శ్రీ ఫిలిప్ తాక్లా నియామకం ఉభయ పక్షాలవారికి అంగీకారయోగ్యం కావచ్చు.

హామర్‌షెల్డ్ పథకం

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ ప్రతిపాదించిన పంచసూత్ర పథకాన్ని ప్రతిపక్షం ప్రతిఘటిస్తున్నదని శ్రీ సయీబ్ సలామ్ ప్రకటించారు.

"శ్రీ హామర్‌షెల్డ్ కోసం సమితి అధికారం క్రింద లెబనాన్ ఉండడానికి మేము అంగీకరించలేము. లెబనాన్ ప్రజల ఐకమత్యం పైనే లెబనాన్ స్వాతంత్ర్యం ఆధారపడవలసి ఉన్నదని"దని ఆయన చెప్పారు.

దేశంలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభన తొలగించడంలోను, అమెరికన్ సైన్యాలను ఉపసంహరించడంలోను జరుగుతున్న జాప్యం మూలంగా తన అసహనం యు ఓరిమి కోల్పోతున్నారని శ్రీ సలామ్ చెప్పారు.

మర్ఫీ హామీ

"అమెరికా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ మర్ఫీ లెబనాన్‌లో ఉన్నప్పుడు నూతన అధ్యక్షుని ఎన్నిక జరిపినంటనే ఇప్పటి ప్రభుత్వం అధికారం నుంచి వైదొలగుతుందని, అమెరికన్ సైన్యాల ఉపసంహరణ జరుగుతుందని హామీ ఇచ్చారు జనరల్ చీహాబ్‌ను ఎన్నుకొని పదిరోజులు అయినా ఒక్కటి కూడా సెరవేరలేదు, రాజకీయ ప్రతిష్టంభన త్వరలో పరిష్కారమయ్యే సూచన ఏమీ లేదు పోరాటం నిలుపుచేయడానికి లోగడ జరిపిన నిర్ణయాన్ని మేము పునఃపరిశీలించుకోవలసి వస్తుందని" శ్రీ సలామ్ చెప్పారు.

ప్రభుత్వం విజ్ఞప్తిచేసినా ప్రభుత్వ పక్షం వారు కాని ప్రతిపక్షం కాని ఇంతవరకు ఆయుధాలు విడిచిపెట్టలేదు.

లెబనాన్ వార్తాపత్రికలు, ప్రభుత్వ పక్షానికి చెందిన కొన్ని పత్రికలు కూడా ఈ వేళ హామర్‌షెల్డ్ పథకాన్ని తీవ్రంగా విమర్శిస్తూ సంపాదకీయాలు ప్రచురించినవి.

"ఒక దశలో రక్తపాత క్రింద ఉండడానికి సమితి రక్షణ క్రింద ఉండడానికి భేదం ఏమీ లేదు. ఏక్ ప్రతినిధికి, హామర్‌షెల్డ్ ప్రతినిధికి భేదంలే"దని ప్రతిపక్ష వార్తా పత్రికయిన పా ప్రకటించినది.

ఇక్కడి అమెరికా రాయబారి ఈ వేళ హామర్‌షెల్డ్ పథకం గురించి శ్రీ ఛామోన్‌తోను, జనరల్ చీహాబ్‌తోను చర్చలు జరిపారు.

ద్రూజ్ తెగనాయకుడు శ్రీ కమాల్ జంబ్లాత్ నాయకత్వం క్రింద ఉన్న సోషలిస్టుపార్టీ ప్రతినిధివర్గం ప్రతిపక్షంవారి అభిప్రాయాలను సమితి సభ్యదేశాల ప్రతినిధులకు నివేదించే నిమిత్తం న్యూయార్కుకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రతినిధివర్గంలో సభ్యులు ఇద్దరు. శ్రీ నజీమ్ మాజ్ దలానీ నాయకుడు, వారికి ప్రభుత్వం ప్రయాణానుమతి పత్రాలు ఇచ్చేది లేనిది తెలియదు.

న్యూయార్క్‌కు పాజీ ప్రయాణం

కెయిరో, ఆగస్టు 11: సంయుక్త అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీ నేడు ఇక్కడినుంచి విమానంలో న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళారు.

పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి పశ్చిమాసియా దేశాలు ప్రతిపాదించిన పథకాలను రిపబ్లిక్ ప్రతిఘటిస్తుందని రాజకీయ వర్గాలవారు చెప్పారు. శ్రీ హామర్‌షెల్డు పథకాన్ని కూడా రిపబ్లిక్ ప్రతిఘటిస్తుందట.

అధి నేతల సమావేశం విషయంలోనూ రిపబ్లిక్ ఇదే వైఖరి అవలంబించగలదు. "పశ్చిమాసియా క్షేమం దృష్యా తత్సంబంధమైన పక్షాలన్నిటి అభిప్రాయాలు తెలుసుకొనే నిమిత్తం" అధి నేతల సమావేశం ఏర్పాటు చేసే ప్రతిపాదనను బలపరచుతున్నట్లు రిపబ్లిక్ లోగడ ప్రకటించినది.

బండారనాయకే పాల్గొనే అవకాశం

కొలంబో, ఆగస్టు 11: సమితి అత్యవసర సర్వసభ్య సమావేశంలో తాను పాల్గొనే అవకాశం లేకపోలేదని సింహళ ప్రధాని శ్రీ సాలమన్ బండారనాయకే నేటిరాత్రి ప్రతినిధుల సభలో చెప్పారు.

తాను పాల్గొనడంవల్ల ప్రయోజనం ఏమైనా ఉన్న జెనీవా తెలియపరచమని సమితిలోని సింహళ శాశ్వత ప్రతినిధిని కోరినట్లు, అలాంటి ప్రయోజనం ఏమైనా ఉంటే "ఈ వారాంతంలో వెళ్ళి, సెలాఖరిలోగా తిరిగి రాగల"నని బండారనాయకే చెప్పారు.

సింహళశాశ్వత ప్రతినిధి చర్ క్లాడ్ కొరియా, తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ టి. బి. శుభసింగే సింహళం తిరుపున ప్రస్తుత పరిస్థితి చక్కబరచడానికి చేయవలసిన సహాయం అంతా చేయగలరని, ఆ విషయంలో తనకు సందేహమేమీ లేదని ఆయన అన్నారు.

పశ్చిమాసియా విషయంలో రష్యా చొరవసూచికయా భారతదేశాల ప్రభుత్వాలు నుంచి ఇటీవల తనకు లేఖలు వచ్చినవని, బ్రిటిష్ ప్రభుత్వం కూడా తన అభిప్రాయాలను ఎరుకపరచినదని శ్రీ బండారనాయకే వెల్లడిచేశారు. అధి నేతల సమావేశాన్ని సమితి సర్వసభ్య సమావేశమే ఈ సమస్య పరిష్కారంపూనుకొనడం మంచిదని తాను మొదటి నుంచి అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి ప్రాతిపదికగా లెబనాన్ జోర్డాన్‌ల నుంచి ఆంగ్లో-అమెరికన్ సైన్యాలను వెంటనే ఉపసంహరించడానికి, సమితి పర్యవేక్షకదళాన్ని బలపరచడానికి సమితిలో తీర్మానం ప్రవేశపెట్టాలని అధి నేతల సమావేశంలో పాల్గొనే దేశాలు దీర్ఘకాల ప్రాతిపదికపై ఆ ప్రాంతం సమస్యలు పరిశీలించి తమ నిర్ణయాలను సమితికి నివేదించాలని శ్రీ బండారనాయకే ప్రకటించారు.

బ్రిటిష్ ఇజ్రేలీ మంత్రుల చర్చలు

లండన్, ఆగస్టు 11: పశ్చిమాసియా పరిస్థితిగురించి బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, ఇజ్రేలీ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డా మేయర్ నేడు బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయంలో చర్చలు ప్రారంభించారు.

శ్రీమతి మేయర్ ఈవేళ పారిస్ నుంచి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో శ్రీ లాయిడ్ ఆమెకు స్వాగతమిచ్చారు.

"పశ్చిమాసియా వ్యవహారాల పట్ల ఉభయ దేశాలకు సమాంతరంగా ఆసక్తిఉన్నది. ఆ కారణంచేత మా చర్చల వల్ల ఆ ప్రాంతమంతటికీ మేలు కలుగుతుందని ఆశిస్తున్నా"నని శ్రీమతి మేయర్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

పర్ఫీ పారీస్ ప్రయాణం

ఆవిధంగా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాబర్ట్ మర్ఫీ బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ లాయిడ్‌తో చర్చలు జరిపి నేడు ఇక్కడినుంచి విమానంలో పారిస్‌కు వెళ్ళారు.

శ్రీ మర్ఫీ పారిస్‌నుంచి ఎక్కడికి వెళ్ళేది తమకు తెలియదని అధికారవర్గాలవారు చెప్పారు. పశ్చిమాసియా పరిస్థితిగురించి అమెరికా అధ్యక్షునికి నివేదించడానికి ఆయన వాషింగ్టన్‌కు తిరిగి వెళ్ళవచ్చు. లేదా ఇజ్రేలీ నాయకులతో చర్చలకు సోఫియా వెళ్ళవచ్చు.

ఒమాన్‌లో అరుగురు బ్రిటిష్ సైనికుల మృతి?

కెయిరో, ఆగస్టు 11: బ్రిటన్ రక్షణక్రింద ఉన్న ఒమాన్‌లో జరిగిన పోరాటంలో ఆరుగురు బ్రిటిష్ సైనికులు మృతిచెందారని ఇక్కడి ఒమాన్ ఇమాం ప్రతినిధి కార్యాలయం నేడు ప్రకటించినది.

(లండన్‌లో బ్రిటిష్ ప్రభుత్వ యుద్ధశాఖ కార్యాలయం ఈ వార్తను ఖండించినది.)

నెహ్రూ వైఖరి

కమ్యూనిస్టుపార్టీ సంతృప్తి

త్రివేండ్రమ్, ఆగస్టు 11: పశ్చిమాసియాలో నెలకొన్న విషమపరిస్థితి విషయంలో ప్రధాని శ్రీ నెహ్రూ అవలంబించిన వైఖరికి, ఇరాక్ రిపబ్లిక్‌ను భారతప్రభుత్వం గుర్తించినందుకు భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యనిర్వాహకవర్గం సంతృప్తి వెలిబుచ్చినది.

లెబనాన్ జోర్డాన్ దేశాలపై బ్రిటన్ అమెరికాల దురాక్రమణను కేంద్ర కార్యవర్గం తీవ్రంగా గర్హించినది. "పంచశీల సిద్ధాంతాలకు, సమితి ప్రణాళికకు విరుద్ధంగా బ్రిటన్ అమెరికాలు దురాక్రమణ జరిపిన"వని కార్యవర్గం ప్రకటించినది.

ఈ సందర్భంలో కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ఇలా ఉన్నది: "లెబనాన్ జోర్డాన్‌లనుంచి ఆంగ్లో అమెరికన్ సైన్యాలను ఉపసంహరించాలని భారతప్రభుత్వం కోరినది. దేశంలోని యావన్మంది ప్రజల అభిప్రాయాలను సరిగా వ్యక్తంచేస్తున్న కోరిక ఇది."

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు పానుగోతిపరులు ఇతరులతో కలిసి ఇతోధికంగా కృషిచేసి, శాంతిస్వాతంత్ర్యాలకు భారతదేశం యావచ్ఛక్తితో తోడ్పడేటట్లు చేయాలని కార్యవర్గం రిజల్యూషన్ చేసినది.

ఆంగ్లో అమెరికన్ దురాక్రమణ మూలంగా ప్రపంచయుద్ధం సంభవించే ప్రమాదం ఇంకా ఉన్నదని కార్యవర్గం హెచ్చరించినది.

కంగ్రాలోయలో అతివృష్టి

ధర్మశాల, ఆగస్టు 12: కంగ్రా లోయలో ఆగస్టు 5, 6 తేదీలలో పడినన 17 అంగుళాల వానకు వరదలవల్ల సంలోటి రైలు సెక్షన్ బాపులోని బోగల్ ఖాడ్ మీద వంతెన కొటుకొని పోయింది. దీనిని కంగ్రా జిల్లా బోర్డు ఎనిమిదళ్ళ క్రిందటరు 45 లక్షల ఖర్చుతో నిర్మించారు.



జోర్డాన్ రాజు హుస్సేన్‌కు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్ మద్దతు. సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు సోవియట్ రష్యా మద్దతు.

గుజరాతులో 'ప్రాణత్యాగుల స్మృతిచిహ్నా'ల తొలగింపు

అహమ్మదాబాదులో అల్లరులు: శ్రీ యాగ్నిక్ నిరాహార దీక్ష

అహమ్మదాబాద్, ఆగస్టు 12:— మహా గుజరాత్ పరిషత్తువారు ఈనగరంలోనూ, కలోల్, నడియాడ్‌లలోనూ మొన్న 8 వ తేదీన, ఆనుకుని లేకుండా, సెలకోల్పిన 'ప్రాణత్యాగుల స్మృతి' చిహ్నాలను పోలీసులు ఇవ్వాళ్ళ తెల్లవారేసరికి తొలగించివేశారు.

పోలీసుల ఈ చర్యకు నిరసనగా తాము ఒకవారంలోపలు నిరాహారంగా వుండడానికి నిశ్చయించినట్లు పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఇందూలాల్ యాజ్నిక్ ప్రకటించారు.

అహమ్మదాబాద్‌లో పోలీసులు ఆ స్మృతి చిహ్నానికి కాపలాగావున్న పరిషత్తు వాలంటీర్లను 8 మందిని అరెస్టుచేశారు.

శ్రీ యాజ్నిక్ ఇవ్వాళే నడియాడ్ నుంచి ఇక్కడికి వచ్చారు. వెంటనే, ఇకమీదట ఏమి చేయాలనేది చర్చించటానికి, ప్రాణత్యాగుల స్మృతి కార్యాచరణ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు.

పరిషత్తు ప్రధాన కార్యాలయంవారు నేటి వుదయం, ప్రజలంతా శాంతంగా హర్తాల్ జరపాలనీ, నిరాహార దీక్షలు పూనాలనీ ప్రకటించారు. కాని పగరమంతటా అల్లరులు ప్రారంభమైనాయి. గుంపులు ఎగబడి ప్రజా సౌకర్యాలను భగ్నం చేయటం, పోలీసు స్టేషనను ముట్టడించి తగలపెట్టటం వగైరా దౌర్జన్యాలు చేస్తున్నాయి. ఈ గుంపులను చెదరగొట్టటానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం మొదలైన పద్ధతులు ప్రారంభించారు.

కాంగ్రెస్ భవనానికి చుట్టూరా ఒక మైలుమేర ఎక్కడా కర్ఫ్యూ అంతకంటే ఎక్కువమంది ఒకచోట చేరరాదని 144 వ సెక్షన్ ప్రకారం నిషేధించారు.

మధ్యాహ్నానికి 20 కోట్ల లాఠీ వార్లీలు జరిగాయి.

ప్రజా సౌకర్యాలను భగ్నంచేసి సమంకలి గంద రాదనీ, ఉద్రేకపడకుండా కొనసాగుతూ ప్రజలంతా పరిషత్తు చూపే దారికోసం ఎదురు చూడాలనీ శ్రీ యాజ్నిక్ విజ్ఞప్తిచేశారు.

ఈరోజు మధ్యాహ్నం మూడుగంటలకు నిగరంలోని ఖడియా క్రాస్‌రోడ్ వద్ద ప్రజలను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన వివరాలు ఇంకా తెలియలేదు.

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 9:— ఇందరుతిరువూరు రోడ్డు పైపోతున్న ఒక బస్సుక్రింద గాలీబ్ బీబీ అనే స్త్రీ పడి మరణించింది. దర్యాప్తు సాగుతోంది.

కాశ్మీర్‌లో విద్యుత్ శక్తి అభివృద్ధి

పదేండ్లలో 280 లక్షలఖర్చు

శ్రీనగర్, ఆగస్టు 11: కాశ్మీర్‌లో జలవిద్యుచ్ఛక్తి అభివృద్ధికొరకు గత పదేండ్లలో 280 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని అభివృద్ధిశాఖామంత్రి శ్రీ చునీలాల్ కౌశల్ ఇవ్వాళ శాసనసభలో తెలియచేశారు.

పాకిస్తాన్ దురాక్రమణ వల్ల ఇల్లు వాకిళ్ళు కోల్పోయిన కుటుంబాలలో ఇంతవరకూ 20 వేల పైచిలుకు కుటుంబాలకు జమ్మూలో పునరావాస సౌకర్యాలు కలిగించట మయిందని పునరావాస సౌకర్యాలశాఖ మంత్రి శ్రీ డి ఎస్. మహాజన్ తెలిపారు.

మైసూరుకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆగమనం

మైసూరు, ఆగస్టు 11: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉదకమండలం నుంచి ఈ సాయంకాలం ఇక్కడికి విచ్చేశారు.

రాజ్యపాలకుడు శ్రీ జయచామరాజ వడియార్ ఈ రాజ్యసరిహద్దున బండీపూర్ వద్ద రాష్ట్రపతికి లాంఛనాయుతమైన స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ బి.డి. జట్టి ప్రభృతి ప్రముఖులను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

గుజరాతులో 'ప్రాణత్యాగుల స్మృతిచిహ్నా'ల తొలగింపు

అహమ్మదాబాదులో అల్లరులు: శ్రీ యాగ్నిక్ నిరాహార దీక్ష

అహమ్మదాబాద్, ఆగస్టు 12:— మహా గుజరాత్ పరిషత్తువారు ఈనగరంలోనూ, కలోల్, నడియాడ్‌లలోనూ మొన్న 8 వ తేదీన, ఆనుకుని లేకుండా, సెలకోల్పిన 'ప్రాణత్యాగుల స్మృతి' చిహ్నాలను పోలీసులు ఇవ్వాళ్ళ తెల్లవారేసరికి తొలగించివేశారు.

పోలీసుల ఈ చర్యకు నిరసనగా తాము ఒకవారంలోపలు నిరాహారంగా వుండడానికి నిశ్చయించినట్లు పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఇందూలాల్ యాజ్నిక్ ప్రకటించారు.

అహమ్మదాబాద్‌లో పోలీసులు ఆ స్మృతి చిహ్నానికి కాపలాగావున్న పరిషత్తు వాలంటీర్లను 8 మందిని అరెస్టుచేశారు.

శ్రీ యాజ్నిక్ ఇవ్వాళే నడియాడ్ నుంచి ఇక్కడికి వచ్చారు. వెంటనే, ఇకమీదట ఏమి చేయాలనేది చర్చించటానికి, ప్రాణత్యాగుల స్మృతి కార్యాచరణ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు.

పరిషత్తు ప్రధాన కార్యాలయంవారు నేటి వుదయం, ప్రజలంతా శాంతంగా హర్తాల్ జరపాలనీ, నిరాహార దీక్షలు పూనాలనీ ప్రకటించారు. కాని పగరమంతటా అల్లరులు ప్రారంభమైనాయి. గుంపులు ఎగబడి ప్రజా సౌకర్యాలను భగ్నం చేయటం, పోలీసు స్టేషనను ముట్టడించి తగలపెట్టటం వగైరా దౌర్జన్యాలు చేస్తున్నాయి. ఈ గుంపులను చెదరగొట్టటానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం మొదలైన పద్ధతులు ప్రారంభించారు.

కాంగ్రెస్ భవనానికి చుట్టూరా ఒక మైలుమేర ఎక్కడా కర్ఫ్యూ అంతకంటే ఎక్కువమంది ఒకచోట చేరరాదని 144 వ సెక్షన్ ప్రకారం నిషేధించారు.

మధ్యాహ్నానికి 20 కోట్ల లాఠీ వార్లీలు జరిగాయి.

ప్రజా సౌకర్యాలను భగ్నంచేసి సమంకలి గంద రాదనీ, ఉద్రేకపడకుండా కొనసాగుతూ ప్రజలంతా పరిషత్తు చూపే దారికోసం ఎదురు చూడాలనీ శ్రీ యాజ్నిక్ విజ్ఞప్తిచేశారు.

భూమి బ్యాంకులద్వారా సీటివసర్ల ఏసింహోగం

ఎగువసభలో కాంగ్రెసు సభ్యుని సూచన

హైదరాబాదు ఆగస్టు 11: నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తిగా వినియోగించుకొనే నిమిత్తం 'లాండ్ బ్యాంకు'లను ఏర్పాటును ఇవ్వాళ ఎగువసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నిజర్తి వెంకటసుబ్బయ్య సూచించారు.

గవర్నరు ప్రసంగం పై చర్చ ప్రారంభి మొనర్చుతూ ధన్యవాదాల సంకల్పంపై తీర్మానమును ప్రతిపాదిస్తూ శ్రీ వెంకటసుబ్బయ్య పై సూచన చేశారు. భూసంస్కరణలకు పూనుకున్నందుకు, బల్వంతరాయ్ మెహతా సిఫారసులను అమలు జరిపినందుకు రోడ్డు రవాణాను జాతీయం చేస్తున్నందుకు శ్రీ వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని అభినందించారు.

తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణమునకు వెంటనే పూనుకోవాలని పారినీటివనరులను మరమ్మతు చేయుట మేగాక రాయలసీమలో కొత్తగా చిన్న నీటివనరులను ఏర్పాటు చేయాలని కూడా శ్రీ వెంకటసుబ్బయ్య కోరారు.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ మఖ్దూం మొయినుద్దీన్ మాట్లాడుతూ గవర్నరు ప్రసంగంలో రాష్ట్రంలోని ప్రజల యదార్థ నీతిగతులు ప్రతిబింబించటం లేదన్నారు.

"వ్యవసాయ పారిశ్రామికోత్పత్తి కొంతవరకు పెరిగినమాట నిజమే కాని పెరుగుదల కార్మికుల మజూరీలలో కనబడడంలేదు. జీవన మూల్యం క్రమక్రమంగా ఎక్కువఅవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కార్మికుల మజూరీలు చాలాతక్కువగా వున్నాయి. డబ్బులేదనే సాకుచెప్పకుండా కార్మికుల మజూరీలు పెంచటానికి ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి. తెలంగాణాలో భూసవరి గరిష్ఠ ప్రమాణాన్ని పెంచే భూసంస్కరణల శాసనం ప్రతి ప్రతిపాదనగా వుంది అని శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ అన్నారు.

శ్రీ పి. యస్. రావు (పోలీసు) అనావృష్టి ప్రాంతాలలో వెంటనే సహాయ చర్యలు ప్రారంభించాలని, రైల్వే రాకపోక సౌకర్యాలను ఎక్కువ చేయటానికి పూనుకోవాలని కోరారు.

ఎగువసభలో విమర్శలు

(1 వ పేజీ తరువాయి)

న్నారు. కనుక కార్మికుల సమస్యలతో పరిచయంగల ఇంకొక మంత్రికి ఈ శాఖను కూర్చితే బాగుంటుంది."

శ్రీ ఐ. పదాశివన్ తన ప్రసంగంలో రాయలసీమలో కరువు పరిస్థితుల సంగతిని ప్రస్తావించి కరువు నివారణ పనులకు ప్రత్యేక నిధిని వినియోగించవలసినదిగా సూచించారు.

విద్యాపాటవం తగిపోతోందని శ్రీ పి. శ్రీరామమూర్తి అన్నారు. పాఠ్యగ్రంథాల ప్రచురణ ఆలస్యమైనందుకు విచారం ప్రకటించారు. విద్యా పరమైన ఉపకార వేతనాలను సంబంధుడు చేసే సందర్భంలో పేదరికాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచన చేసినందుకు పంతం ప్రకటించారు.

తెలంగాణాలో భూమి ఆదాయం పరిమితిని ఎక్కువ చెయ్యాలని సంకల్పించినందుకు ప్రభుత్వాన్ని శ్రీ ఎ. గురువారెడ్డి విమర్శించారు.

సర్కార్ పరిశీలన అభివృద్ధికి వెంకట సుబ్బారెడ్డి సంఘం సిఫార్సులను అమలు జరపడం అవసరమని శ్రీ పి. వెంకటరమణ అన్నారు. విశాఖ పట్టణం జిల్లాలో నీటి పారుదల సౌకర్యాల ప్రాజెక్టులను త్వరగా నిర్మించాలన్నారు.

అంతటితో సభ మర్నాటికి వాయిదా పడినది.

ఎస్. ఎస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

పరిశీలనకు విచారణ సంఘం ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 11: ఆంధ్రప్రాంతంలో ఇటీవల సంవత్సరాలలో ఎస్. ఎస్. యల్. సి. పరీక్షలలో ఎందుకు ఎక్కువమంది తప్పుతున్నదీ విచారించి, ఈ పరిస్థితిని చక్కబర్చటానికి తగు సూచనలనుచేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సంఘంలో డాక్టరు ఎ. యల్. నారాయణ, శ్రీ జి. రంగారావు, శ్రీ పి. ఆంధ్రోనీరెడ్డి సభ్యులుగా వున్నారు.

'కేరళ పరిస్థితిని విచారించే అధికారం కేంద్రానికి ఉందా?'

శ్రీ నెహ్రూ సూచనపై శ్రీ నంబూద్రిపాద్ ప్రశ్న

తిరువేంద్రం, ఆగస్టు 12: కేరళ పరిస్థితిపై విచారణ జరపాలని కేంద్రప్రభుత్వం భావించడం రాష్ట్రప్రభుత్వ హక్కులను త్రోసివేయడమేమో చూడవలసి ఉన్నదనీ, రాజ్యాంగం ప్రకారం ఈ విచారణ జరిపే అధికారం కేంద్రానికి ఉన్నదో, లేదో తెలియవలసి ఉన్నదనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కేరళ పరిస్థితిపై నిష్పాక్షిక విచారణ జరపాలని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల రహస్య సమావేశంలో శ్రీ నెహ్రూ చేసిన సూచనపై పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ శ్రీ నంబూద్రిపాద్ పైవిధంగా తెలిపారు.

శ్రీ నెహ్రూ సూచనను గురించి తమకు అధికారపూర్వకంగా సమాచారం ఏమీ రాలేదన్నా రాయన.

కేంద్రప్రభుత్వం విచారణ జరపాలని సూచిస్తే రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తుందా అన్న ప్రశ్నకు ఇలా సమాధానం చెప్పారు: "ఇది రాష్ట్రప్రభుత్వ అధికారాలలో జోక్యం చేసికోవడమేమో పరిశీలించాలని మేం భావిస్తున్నాం. రాజ్యాంగంలోని ఏ నిబంధనప్రకారం విచారణజరపాలని సూచిస్తారో ముందు తెలియాలి. అసలు ఈ విచారణ అనే ధోరణి ఏమిటికో ఈ విచారణ ఎందుకో?

"ఈ విషయాన్ని అనేక కోణాల నుండి పరిశీలించాలి. విచారణ జరపాలని కేంద్రం కోరుతోందా; కోరితే కేరళలోనూ దేశ పరిస్థితులే ఇతరరాష్ట్రాలలో ఉన్నా, ఆ రాష్ట్రాలలో విచారణ జరపకుండా ఒక్క కేరళలో మాత్రం విచారణ ఎందుకు జరుపుతున్నారు - మొదలైన విషయాలన్నీ ముందుగా తేలాలి. లేకపోతే, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు విచారణ కావాలని కోరితే కేంద్రప్రభుత్వం ఏమీ చేయలేదు. కాని కాంగ్రెసేతరప్రభుత్వాలు ఉన్న రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాల కోరికను కేంద్రం ఆదుకుతున్నట్లు కనిపిస్తుంది."

ప్రధానమంత్రి తమకు చాలా ఉత్తరాలు వ్రాశారనీ, కాని ఈ లేఖలను గురించి పత్రికలలో వెలువడ్డ కొన్ని వార్తలు నిజంకాదనీకూడా ముఖ్యమంత్రి అన్నారు.

కేరళ పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ చర్చ

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం నిన్నరాత్రి కేరళపరిస్థితిపై చర్చను పూర్తిచేసింది. ఈచర్చ ఈ నెల ఏడవ తేదీన ప్రారంభమైంది. నిన్నరాత్రి ఏకగ్రీవతీర్మానం చేశారు. దీనిని ఇంకా ప్రకటించలేదు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రాష్ట్రంలోని ఇతర ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు ఈ తీర్మానంలో సమాధానం ఉన్నదని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ తెలిపారు.

కేల్వకాపద జరిగిన పోలీసుల కాల్పులపై విచారణజరపాలని ప్రభుత్వం ఉత్తరువులిచ్చినందనీ, ఇప్పుడిక నిష్పాక్షిక విచారణ అవసరం లేదనీ ఆయన అన్నారు. రాష్ట్రంలో పారిపాలనా స్తంభన మైందన్న ఆరోపణలను తాము తీర్మానంలో ఖండించామనీ అందువల్ల ఇక విచారణప్రసక్తిలేదనీ అన్నారు. బొంబాయిలో జరిగిన కాల్పులలో అనేకమంది మరణించగా మాట్లాడనిది, కేరళలోని కాల్పులను గురించి శ్రీ నెహ్రూ మాట్లాడడం ఆయన పాక్షికవైఖరిని వెల్లడిస్తోందన్నారు.

తీర్మానాన్ని కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిందనీ, ఇందువల్ల తమలో విభేదాలు లేవని స్పష్టమైందనీ అన్నారు.

కేరళలో ధేబర్ పర్యటన

ఎర్నాకులం, ఆగస్టు 11: ఈనెల ఆఖరువారంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ వారంరోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తారని కేరళప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదర మీనన్ తెలిపారు. ప్రస్తుతకార్యక్రమం ప్రకారం శ్రీ ఢేబర్ ఈ 25 వ తేదీన ఇక్కడకు వస్తారు.

కేరళ పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

తిరువేంద్రం, ఆగస్టు 12: కేరళ పరిస్థితిపై శ్రీ నెహ్రూ

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో అతివృష్టి నష్టం అంచనా వేయాలని అధ్యర్థన

విజయవాడ, ఆగస్టు 9: ఈ సంవత్సరం విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో అకాలవర్షాల మూలంగలుగు పూర్తిగా దెబ్బతిన్నాయనీ, అందువల్ల రైతులు చెల్లించవలసిన కిస్తు రద్దు చేయాలనీ, 6 వ తేదిన ఇక్కడ జరుగబోయే రైతాంగ కిసాన్ కార్యకర్తల సమావేశం ప్రభుత్వాన్ని అర్థించింది.

సమావేశానికి వివిధ గ్రామాలనుంచి రైతు ప్రతినిధులు, ఎగువసభ సభ్యులు శ్రీయుతులు నీలకంఠరాంవాయుడు, గోగ్రెపాటి బుచ్చిఅప్పారావు, శాసన సభ్యులు శ్రీ బీశెట్టిఅప్పారావు, మొదలైన నాయకులు హాజరయ్యారు. శ్రీ గోగ్రెపాటి బుచ్చిఅప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ నీలకంఠరాంవాయుడు రైతుల పురోభివృద్ధికి శ్రీ ఎన్. జి. రంగా చేస్తున్న సేవను వివరించారు. శ్రీకాకుళం, విశాఖజిల్లాలనట్ల ప్రభుత్వం త్రెవ్వయాపడం లేదనీ, రైతులు సంఘటితమై సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందజెయ్యాలనీ చెప్పారు. శ్రీ బీశెట్టి అప్పారావు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో నీటిపారుదల పథకాలకు అంచనాలను తయారుచేయించి కూడా ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని చెప్పారు.

శ్రీ గోగ్రెపాటి బుచ్చిఅప్పారావు ఉత్తరాంధ్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వాటిని పరిష్కరించుకోటానికి కిసాన్ కార్యకర్తలంతా సంఘటితపడాలని సూచించారు.

నవంబరు మాసంలో గజపతి నగరంలో ఉత్తరాంధ్ర కిసాన్ మహాసభను జరపాలని సమావేశం తీర్మానించింది. ఇందుకు దిగువసభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటయింది: శ్రీయుతులు గోగ్రెపాటి బుచ్చి అప్పారావు(అధ్యక్షుడు), కిలి అప్పారావు, తప్పలబాపునాయుడు (ఉపాధ్యక్షులు) త్రిపురాన రాఘవదాసు (కార్యదర్శి), తాలూకాకు ఇద్దరు రైతుప్రతినిధులు.

సంధ్యాలలో కళాశాల: దాతకు సన్మానం

సంధ్యాల, ఆగస్టు 8: పట్టణంలో కళాశాల స్థాపనకు సుమారు 2½ లక్షల నిలువగల తమ యావదాస్తిని దానంచేసి నిర్వహణకు 14 మంది ధర్మకర్తలను నియమించిన వైశ్య ప్రముఖులు శ్రీ ఈపూరి శేషయ్యశ్రేష్ఠిని వైశ్యయువజనసంఘం సన్మానించింది.

పురవీధులలో ఊరేగింపు తరువాత సభజరిగింది. శ్రీయుతులు ఆత్మకూరి శాకధూమణశ్రేష్ఠి, పసుపుల సుబ్బారాయుడుశ్రేష్ఠి, శేరు వెంకటనారాయణశ్రేష్ఠి, పుణ్యమూర్తి వెంకటనారాయణశ్రేష్ఠి ప్రసంగిస్తూ జాతి జౌదార్యాన్ని కొనియాడారు. శ్రీ శ్రేష్ఠికు 100 లం వైశ్యయువజన సంఘానికి విరాళంగా ఇచ్చారు. సంఘ కార్యదర్శి శ్రీ మేడిశెట్టి శ్యామయ్య వందన మర్పించారు.

రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాదు నిలువు సమసరించి రాక!

మీ వరలక్ష కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి వారిని సంప్రతించండి.



రాజమండ్రి: ప్రతినెల 13 (ఉ॥ 7-30 సా॥ 4) శాంతి నివాస్. ఫోన్. 22.A

నెల్లూరు: ప్రతినెల 14వ తేదీ(ఉ॥ 7-30—12-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100

మదరాసు: ప్రతినెల 14వ తేదీ(సా॥ 4—7-30,) 15 (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30)మరల 26వ తేదీ (ఉ॥10-30—12-30; సా॥ 4—7-30) 27 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10-0) ఉడ్‌లాండ్స్ హోటల్ ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 వ తేది (ఉ॥ 8.30—12-30, సా॥ 4—7.30 మరల 26 (సా॥4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ నెం. 5 సంపంగిరామ్ రోడ్, ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 (ఉ॥ 7-30—12-30; సా॥ 4—7-30) ఇంద్రభవన్ హోటల్ దస్వాంతర్ రోడ్. ఫోన్. 590.

హైదరాబాదు: (తిరుగుప్రయాణం)ప్రతినెల 27 వ తేదీ(సా॥4—7-30) 28వ తేదీ(ఉ॥ 7-30-12-30) లాలీ మహల్ హోటల్ కింగ్ కోఠీరోడ్ ఫోన్: 55641.

వేళ తప్పకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయగలరు.

వరములలంపీనలు, అరిష్టాలు, మూలశంక, మూర్ఛ, బోదకాళ్ళు, రక్తబోధాలు వాతరోగము అపస్మారము దిగంబరము, ఉల్బణం స్త్రీలకు, పిల్లలకు కలిగే విలువైన కష్టములలో బాధపడుటకు పై వేళలకు వస్తారు.

Navratna Sulpa Pharmacy.
Jaipur (Via Delhi)

Printed at the Andhra Pat Nageswara Rao Estate Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 7 & 8 Thanappa Chetty Street, Madras-1. Phone: 24-3-1 Gram: Andhrapatrika



విజయవాడ, భారత్ సిక్యూరిటీ వారి ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంలో వచ్చిన మిత్రులు.

పల్లిపట్టు సేవాసమాజం కాలువ వసతి గృహంలో శ్రీమతి ఆళ్వారుచెట్టి రామ్‌పతికి స్వాగతమిచ్చారు.

రాష్ట్ర వార్తలు

తాడేపల్లిగూడెం

తాలూకా రైతుసంఘం ఆధ్వర్యాన ఇటీవల శివాలయంవద్ద శ్రీ ప్రతి శేషయ్య అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. ప్రస్తుతం అమలులో ఉన్న పన్నులవిధానాన్ని, ప్రభుత్వం అమలు జరుపనున్న భూ సంస్కరణలను కొలదారీచట్టాన్ని విమర్శిస్తూ శ్రీయుతులు అన్నెం వెంకటేశ్వరరావు, గొటిముక్కల వెంకట్రాజు, ఇందుమూరి సుబ్బరాజు ప్రభృతులు ప్రసంగించారు. సభానంతరం "రిక్షావాలా" నృత్యం జరిగింది.

రాజోలు

శ్రీ మంతెన వెంకట సూర్య సుబ్బరాజు ఎరువ సభాసభ్యుడుగా ఎన్నికైనందుకు ఈ గ్రామంలోని ప్రతికా విలేఖరులు శ్రీయుతులు యర్రాప్రగడ సత్యనారాయణ మూర్తి (మెయిల్) గోపరాజు సుందరరావు (ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్) యస్. వి. రామశాస్త్రి (హిందూ, ఆంధ్రపత్రిక) న్యాయవాదుల క్లబ్‌లో ఇటీవల తేనేటివిందు, సన్మానసభ ఏర్పాటు చేశారు. సభకు శ్రీ గున్న నారాయణరావు అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పడింపల్లి రామభద్రరాజు సభను ప్రారంభించారు. శ్రీయుతులు మండెల విశ్వనాథం, గోపరాజు సుందరరావు శ్రీ సుబ్బరాజు గుణగణములను ప్రశంసించారు. శ్రీ సుబ్బరాజు కృతజ్ఞత తెల్పారు.

* * *

శ్రీ వీరభానుపురమందిరములో శ్రీ సుబ్బరాజు గౌరవార్థము మండల కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు మండెల విశ్వనాథం, సైవాల గణేశ్వరరావు, బిక్కిన గోపాలకృష్ణ, అల్లూరి వెంకట్రామరాజు, నామన నరసింహారావు పాగి వరహాలరాజు, గరిమెళ్ల చిట్టెన్న తేనేటివిందు ఏర్పాటు చేశారు.

బాపట్ల

పురపాలక ఉన్నత పాఠశాల నూతన కట్టడాలకు 6 వ తేదీన శ్రీ మంతెన వెంకట్రాజు ప్రారంభోత్సవం చేశారు. పురప్రముఖులకు సత్కారం జరిగింది.

యర్రగుంట్ల

శ్రీ కె. బాబురెడ్డి 75 గంటలపేపు సైకిలు త్రొక్కారు. మధ్యలో అనేక ప్రదర్శనలు చేశారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యశాస్త్రి పెండుపతికం బహుకరించారు. ఊరేగింపు సందర్భంలో చాలా మంది రజత పాత్రలు, పతకాలు రొళ్ళం బహూకరించారు.

కడప

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ దౌష్ట్య విధానాన్ని, అరబ్ దేశాలలో పాశ్చాత్యుల జోక్యాన్ని, నిరసించడానికి జిల్లా కాంగ్రెసు అధ్యర్యాన 6 వ తేదీన ఒక బహిరంగ సభ జరిగింది. శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి సమావేశ లక్ష్యాలు వివరించారు. శ్రీ పి. బాసిరెడ్డి అరబ్ రాజకీయాలు సమీక్షించారు. న్యాయవాది మెహిదీనవాజ్ ప్రసంగించారు. శ్రీ యస్. కొండురెడ్డి ఉపన్యసించారు. కమ్యూనిస్టుపాలన గురించి వివరించారు. పోలీసు కాల్పులు ఖండించారు. కేరళ ప్రజలు చివరకు కాంగ్రెసు సభ్యులేనని గుర్తిస్తారని తెలిపారు. జనాభా మహామహీ గమనించుట్లు వేలాది మందిని సమీక్షించారు.

కాకినాడ

శ్రీ తాళ్ళూరి వ్యాసమూర్తి మధ్య సభా భవనంలో "రామాయణం-బాలకాండ" గురించి పదిరోజులపాటు ఉపన్యసించారు. 6 వ తేదీన సీతా కల్యాణఘట్టం కొలఁక్షేపం చేశారు. శ్రీ క్షేత్రగంటి వెంకటయోగానంద రావు అధ్యక్షత వహించారు. శ్రీవ్యాసమూర్తిని అష్టోత్తరపదార్థతో పరిష్కరించారు.

భీమవరం

సాహితీపరుల సమావేశం శ్రీ శేషావతారం అధ్యక్షతన జరిగింది. పాలడబ్బాల ధరలను అదుపులో పెట్టాలని ప్రభుత్వాన్ని అర్థించారు. శ్రీ తిటవరి విశ్వేశ్వరరావు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు వివరిస్తూ ఈ ధరల పెరుగుదలకు ప్రభుత్వ దిగుమతుల విధానమే కారణమన్నారు.

కొణకంచి

శ్రీ అనుములరామ గోవిందశర్మ స్మారక లోకల్ ఫండ్ ఆస్పత్రి భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయ మూళిసుపోషణాలయ భవనానికి శ్రీమతి కె. అచ్చమాంబ, విద్యుద్దీపాలకు శ్రీ బండి తిరుపతియ్య 6 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. సబ్‌కలెక్టరు సుబ్రహ్మణ్యం పతాకోత్సవం చేశారు. శ్రీ కోపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి స్వర్గీయ శ్రీ గోవిందశర్మ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు. శ్రీ కె. రామకోటేశ్వరరావు నివేదిక చదివారు. ప్రణాళికల ప్రాముఖ్యం గురించి శ్రీ మగునూరి నవరావు ఉపన్యసించారు. శ్రీ కె. వెంకటేశ్వరరావు వందనమర్పించారు. శ్రీ పకింకంటి విశ్వనాథం అతిథి సత్కారం చేశారు.

కొత్తపేట

ఎరువసభ సభ్యుడు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అయిన శ్రీ మంతెన వెంకట సూర్య సుబ్బరాజు గౌరవార్థం, ఈ తాలూకాలో పలు సన్మానసభలు, ఏర్పాటయ్యాయి. వానపల్లి గ్రామంలో శ్రీ బులుసు గంగారాయుడు అధ్యక్షతను సభజరిగింది. శ్రీ దుప్పలపూడి వెంకట్రాయ్ స్వాగతం చెప్పారు. గ్రామస్థులు, యువజనసమితి కార్యకర్తలు, ప్రాథమిక ఉపాధ్యాయులు శ్రీ మేడిది వెంకటసుబ్బారావు సన్మానపత్రాలు సమర్పించారు. అభివృద్ధి ప్రణాళిక క్రింద నిర్మించిన పిల్లల ఉద్యానవనానికి శ్రీ సుబ్బరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సుబ్బరాజు, తమ సన్మానానికి కృతజ్ఞత తెల్పారు. కృష్ణరాయ పెదపూడిలో జరిగిన సభకు శ్రీ ముత్యాల సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. సమాకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ పిల్లేపల్లి అయ్యగారి నరసింహారావు ఛాయాచిత్రాన్ని శ్రీ సుబ్బరాజు ఆవిష్కరించారు. సభను, పలివెల సహకార సంఘం కార్యదర్శి శ్రీ సోమయాజుల రామనాథం ప్రారంభించారు. శ్రీ సుబ్బరాజు కార్యదీక్షను, ఆయన దేశసేవానిరతిని ప్రశంసిస్తూ శ్రీయుతులు, ముక్కామల శ్రీరామశాస్త్రి, ఇవటూరి పిలభద్రరావు, ముక్కామల కాశేశ్వరరావు, సుపర్ణ సూర్యనారాయణ, అల్లి వెంకటకృష్ణ మాయాజులు ప్రసంగించారు. సుందరపల్లి గ్రామంలో కూడా శ్రీ సుబ్బరాజుకు సన్మానం జరిగింది.

జంపని

ఈ గ్రామంలోని ఆస్పత్రిలో చాలా కాలంనుంచీ పనిచేస్తున్న డా॥ యన్. వి. ఆర్. సాంబశివరావు గురజాల తాలూకా వాగులవరం గ్రామానికి బదిలీ అయినందుకు, శ్రీ చిల్లపల్లి వెంకయ్య భవనంలో వారి గౌరవార్థం ఇటీవల అల్పాహారవిందు పీడ్కోలు సభ జరిగాయి. శ్రీ సాంబశివరావు ప్రజలకు చేసిన సేవను పలువురు ప్రశంసించారు.

ఆరుగొలను

బోరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. వి. కృష్ణయ్య ముదునూరు బోర్డు ఉన్నత పాఠశాలకు బదిలీ అయి వెడుతున్నందుకు ఉపాధ్యాయులు యిటీవల ఆయన గౌరవార్థం పీడ్కోలు విందు ఏర్పాటు చేశారు.

శ్రీ కృష్ణయ్య గుణగణములనుగూర్చి, పాఠశాలకు ఆయన చేసిన సేవనుగూర్చి పలువురు ఉపాధ్యాయులు ఉపన్యసించారు. శ్రీ డి. లక్ష్మణరావు వందన సమర్పణం చేశారు.

నర్సారావుపేట

ఏలూరు వాస్తవ్యుడు, శ్రీ పల్లా చిన్నయలింగం ఇటీవల శ్రీ సీతారామస్వామి వారి ఆలయంలో శ్రీ చిద్గవాసంకేశ్వర సరస్వతీ స్వాములవారి జీవిత విశేషములను గురించి సంగ్రహముగా మాటాడారు. వారు శ్రీ స్వాములవారి ఆత్మకథను గ్రంథ రూపమున ప్రచురించారు. కొందరు పెద్దల సహాయపై ఈ పట్టణంలో భగవద్గీత ప్రచార సంఘం ఏర్పాటయింది. శ్రీయుతులు కటికి సేవి చలపతిరావు, మండవ ఆదినారాయణరావు, వేదాంతం రామకృష్ణమాచార్యులు, పాటిమల్ల స్వామినాయుడు అధ్యక్షులు, కోశాధికారి, కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగను, మరి పదిమంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికయ్యారు.

నిడుబ్రోలు

శ్రీమతి భారతీదేవి రంగా ఎరువసభ సభ్యురాలుగా ఎన్నికైనందుకు, ఈ గ్రామంలోని మహిళా సమాజం అధ్యర్థన ఇటీవల సన్మానసభ ఏర్పాటయింది. గుంటూరు మండల సాంఘిక సంక్షేమశాఖ ప్రచారకురాలు శ్రీమతి కొండా పార్వతీదేవి అధ్యక్షత వహించారు. శ్రీమతి పాములపాటి గోపిదేవి, భారతీదేవికి పూలమాల వేశారు. శ్రీమతి పార్వతీదేవి శ్రీమతి భారతీదేవిని సభికులకు పరిచయంచేస్తూ, ఆమె చేసిన దేశసేవను వివరించారు. శ్రీమతి ఎ. సుందరమ్మ సన్మానపత్రం సమర్పించారు. శ్రీమతి భారతీదేవి సన్మానానికి తమ కృతజ్ఞత తెల్పారు. మహిళా సమాజ సహాయకార్యదర్శి కుమారి టి. కె. కె. కుమారి వందన సమర్పణం చేశారు.

చిట్యాల

బోరు పాఠశాల భవనంలో తిలక్ జయంత్యుత్సవం జరిగింది. శ్రీ తాపింకి వెంకటరత్నం అధ్యక్షత వహించారు. శ్రీ గూడూరి సుబ్బారావు, శ్రీ పాలకోడేటి సుబ్బారావు, ఉపన్యసించారు.

విజయపురి

నాగార్జునసాగర్ ఉన్నత పాఠశాల పారితోషికాల ప్రదాన కార్యక్రమం జరిగింది. శ్రీ రవీంద్రుని జయంతి 7 తేదీన జరిగాయి. శ్రీ కె. యస్. రావు అధ్యక్షత వహించారు. కుమారి కనకదుర్గ పాఠశాల గీతం పాడింది. సుబ్రహ్మణ్యుని చిత్రాన్ని శ్రీ కె. వి. నరసింహస్వామి ఆవిష్కరించారు. శ్రీ కె. చంద్రశేఖరశర్మ రవీంద్రుని కవితా ప్రతిభను ప్రశంసించి జోహారర్పించారు. నృత్య ప్రదర్శనలు జరిగినవి.

బద్వేలు తాలూకాలో గ్రామదానాలు

సహకార శాఖా మంత్రి పరిశీలన

చాగలమర్రి, ఆగస్టు 6: ఈ తాలూకాలో గ్రామదానోద్యమంలో లభించిన గ్రామాలను పరిశీలించి, సహకార శాఖ ద్వారా ప్రత్యేకంగా కొన్ని వసతులు కల్పించటానికి రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ మెహదీనవాజ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయనవెంట జిల్లాకలెక్టరు శ్రీ రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ రామసింగ్, సహకారశాఖ ఉద్యోగులు, శాసనసభ్యుడు శ్రీ రత్నసభాపతి వచ్చారు. సభికు శాసనసభ్యుడు శ్రీ బి. రామారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి సభను ప్రారంభిస్తూ గ్రామదానాల ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ తాలూకా, గ్రామదానాలకు రాష్ట్రమంతటిలోను ప్రథమస్థానాన్ని ఆక్రమించిందనీ, కానీ, ప్రభుత్వం ఈ ఉద్యమానికి తగిన సహాయ, సహకారాలను అందజేయటం లేదనీ చెప్పారు. మద్రాసు ప్రభుత్వం అప్పుడే గ్రామగ్రామదాన గ్రామాలలో ప్రత్యేకాధికారులను నియమించి, భూదాన చట్టాన్ని చెప్పేందుకు కృషి చేస్తోందనీ తెల్పారు. కేంద్రప్రభుత్వం సమాజాభివృద్ధి కార్యక్రమాలలో భూదాన ఉద్యమాన్ని ప్రోత్సహించాలనితీర్మానించి, ఇంతవరకు ఏలాంటి సహాయం చేయకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూసంస్కరణల వల్ల దానంగా లభించిన భూములు పంపకానికి ఇబ్బందికలుగుటమేకాక ఈ ఉద్యమానికి చాలా దెబ్బతగులుతుందని చెప్పారు. కాసనసభ్యుడు శ్రీ బి. రామారెడ్డి, తిదికిరులు కూడా మాట్లాడారు. శ్రీ బి. వీరబ్రహ్మం వందనసమర్పణం చేశారు.

కుటుంబ ప్రతి పదికపై భూవసతి

తాడేపల్లిగూడెం తాలూకా రైతుసంఘం సూచన

తాడేపల్లిగూడెం, ఆగస్టు 9 పారీవారు 1200 వికరాదాయం గానీ గు 1600 ఫలసాయంగానీ వచ్చే కమతాన్ని కుటుంబక్షేత్రంగా పరిగణించి, ఐదుగురు సభ్యులకల కుటుంబానికి మూడు కుటుంబక్షేత్రాలను గరిష్ఠ పరిమితిగా నిర్ణయించాలనీ 6 వ తేదీన ఇక్కడ జరిగిన తాలూకా రైతు ప్రతినిధుల సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంలో తాలూకా రైతు సంఘం ఏర్పడింది.

సమావేశానికి జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీ ఇందుమూరి సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

భూకమతాల ఆర్డినెన్స్ జారీచేసిన తరువాత, భూసామాలు జరిపిన అన్యాక్రాంతాలను రద్దు చేయాలని, భూసంస్కరణల చట్టాన్ని అమలుజరిపే బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తాంగానికి వదలిపెట్టక, సంస్కరణలవల లాభం పొందే ప్రజలకు, రాజకీయపక్షాలకు, ప్రజా సంస్థలకు ప్రాతినిధ్యం ఉంటే సంఘాలను ఏర్పాటుచేసి కొంత బాధ్యతను వప్పగించాలనీ, సమావేశం విజ్ఞప్తిచేసింది. రాష్ట్ర ప్రభుత్వం, పరిపాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే నిర్వహించాలనీ, రైతులపై విధిస్తున్న అధికపన్నులను రద్దుచేసి, పన్నుల విధానాన్ని రద్దు చెయ్యాలనీ, ఆహారోత్పత్తిని పెంచటానికి కొల్లేగు సుంపు నివారణ పథకాన్ని, యర్రకాలువ వరద నివారణ పథకాన్ని వెంటనే అమలుచెయ్యాలనీ, అగ్రికల్చరింగ్ పథకానికి అనుబంధంగా రామరాజు కరకట్టవద్ద నుంచి కాలువ త్రవ్వించాలనీ సూచించింది. ఎగువుల సరఫరా విషయంలో ప్రస్తుతం రైతులు ఎగుగోర్కెలపై వసున్న ఇబ్బందులను తొలగించాలనీ, సహకార సంఘాలలో చేరగోరే వారందరికీ అవకాశాలు ఉండేట్లు చట్టాన్ని సవరించాలనీ, ఈ సంఘాలకు పంచాయతీదారులను డైరెక్టరుగా నియమించే పద్ధతిని రద్దు చెయ్యాలనీ సంఘం కోరింది. వ్యయపాయ అవసరాలకోసం గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యాలనీ, బల్వంతరాయ్ సంఘం నివేదికను పూర్తిగా అమలుచేయాలనీ అన్నిచోట్లా పంచాయతీ సమితులను ఏర్పాటు చెయ్యాలనీ అర్థించడమైంది.

తాలూకా రైతుసంఘం కార్యకర్తలకి దిగువ పథ్యలతో కార్యవర్గం ఎన్నికైంది: అధ్యక్షుడు-శ్రీ పి. శేషయ్య, ఉపాధ్యక్షుడు- శ్రీ కె. అప్పారావు, కార్యదర్శి - శ్రీ ఇందుమూరి సుబ్బరాజు, సహాయ కార్యదర్శి- శ్రీ ఎం. కంగాదులం, సభ్యులు- యుతులు శ్రీ. వెంకటరత్నం, టి. వెంకటస్వామి, పి. ప్రభాకర్, కొలుకులపాటి, ఎస్. చినసుబ్బారెడ్డి, కె. అప్పారావు, కె. సూర్యప్రకాశరావు, వి. మంగాలక్ష్మి, మరియు.

స్వ. వి.

మద్రాసు, ఆగస్టు 11: ఇటీవల వరకు రైల్వే బోర్డు (లాకో) జాయింట్ డైరెక్టరుగా వున్న శ్రీ కె. వి. రావు ఇన్వాలిడ్ ఉద్యోగం దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుగా భారీ తీసుకున్నారు.

Grams: "BRAHMAPODI" Post Box No. 3 Phone: 2061



రేపల్లె మునిసిపాలిటీ, టెండరు నోటీసు

ది. 27-8-58 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రేపల్లె మునిసిపల్ ఆఫీసులో సీలు వేసిన టెండర్లు ఈ దిగువ నమోదుచేయబడిన పనులకు రేపల్లె మునిసిపల్ కమిషనరుగారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడును. ఆ టెండరు ఆ తేదీన సాయంత్రం 4-30 గంటకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఒక్కొక్కటికి రూ. 0.50 చొప్పున ది 24-8 58 తేదీలోగా ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ ట్రజరీలో చెల్లించి, టెండరు వివరములు మరతులుగల షెడ్యూల్సు యితర వివరములు పొందవచ్చును.

నెం.	పని పేరు.	ఎస్టిమేటు	డిపాజిటు.
		రూ.	రూ.
1.	S. శంకరమ్మ యింటిముందు రోడ్డుకు మట్టి తోలుట, తూములు, కల్వర్టు కట్టుట.	1150	60
2.	సిమెంటు తూములు వప్పయిచేయుట.	2814	140
3.	మున్నూలు నేసేవారిపాలెంకు దక్షిణముపవున్న తూర్పు మూలపలి పోవు రోడ్డు మరామతు.	1080	54
4.	భాగవతులవారివీధి మరామతు.	1490	75
5.	పర్వీ నెం. 187/10 లో రోడ్డు మెటలు చేయుట.	5200	23
6.	కంపోష్టు స్థలం మెరక చేయుట.	6860	848
7.	కొత్తి శ్మశానము రోడ్డు మెటలు చేయుట.	5520	280
8.	స్వల్ప వేతనములవారి వసతిగృహము నిర్మించుట. (Double unit)	9170	458
9.	డిటో (Single unit)	4997	250
10.	రేపల్లె నిజాంపట్నంరోడ్డు మార్జినులకు మెటలు చేయుట.	7900	895

మునిసిపల్ ఆఫీసు, రేపల్లె, 2-8 58.

బి. జయరాం, కమీషనరు.

డిస్ట్రిబ్యూటర్లు - ఆంధ్ర: నవయుగ పిక్చర్స్, సీడెడ్: వసంతా & మహాత్మా పిక్చర్స్. నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్‌పిక్చర్స్. మైసూర్: రాజశ్రీ పిక్చర్స్.